RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :149 మంగళవారం, సెప్టెంబర్ 16, 2025, పేజీలు -20 వెల :5/-

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణలో సమూల - మిగతా2లో

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే

## నాలుగేళ్ల పాటుచెల్లించకుండా పెండింగ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ బిఆర్ఎస్‌దేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు– ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళ్లు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. ఫీజులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. ఇవన్నీపక్కనెట్టి బురద జల్లుతున్నారని మండిపడ్డారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు.యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.సరిపడా యూరియాను - మిగతా2లో



# సీఎం రేవంత్‌తో యూఎస్ కాన్సుల్ జనరల్ విలియమ్స్ భేటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై

# సర్కార్ పరిశీలన

### సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్ఖాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, - మిగతా2లో



# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

వాతావరణశాఖ హెచ్చరిక

2

## అర్హులైన జర్నలిస్టులందరికి

# అక్రిడిటేషన్ కార్డులు



### అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. - మిగతా2లో

## కడియం శ్రీహరి వెంటనే

# రాజీనామా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ డిమాండ్



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్యను సోమవారం హనుమకొండలోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్యను ఇంటికి వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. → 2లో

## ఫీజు రియంబర్స్‌మెంటులో

# ఇంత నిర్లక్ష్యమా?

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. - మిగతా2లో

## ఫీజు రియంబర్స్‌మెంట్ బంద్‌కు మద్దతు: బిజెపి

2లో

## 8ఏళ్ల బాలికపై

# అత్యాచారం కేసు

దోషికి 21 ఏళ్ల జైలు..
30వేల జరిమాన 2లో

## సంక్షేమం,అభవృద్ది ఆగిపోయిందన్న హరీష్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు– ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.



# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

### స్పీకర్‌ను కోరిన బిఆర్ఎస్ పార్టీ
### అదనపుకార్యదర్శికి ఆధారాలుసమర్పించిన జగదీశ్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు– వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు– బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు– ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. → 2లో

# ఆ ప్రాంతంలో నక్సలిజం అంతమైంది: అమిత్ షా

# ఢిల్లీ ఎర్రకోటకు కాలుష్య నష్టం

## నేపాల్ మంత్రివర్గ విస్తరణ..

# ముగ్గురు కొత్త మంత్రులు ప్రమాణం

నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ సోమవారం నియమితులైన ముగ్గురు మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు.

## బీహార్ సర్ ప్రక్రియపై

# సుప్రీం కీలక వ్యాఖ్యలు

### చట్టబద్దత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
### కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై - మిగతా2లో

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే

**-మొదటి పేజీ తరువాయి** :సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టు-కుందని వ్యాఖ్యానించారు.

## కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

**-మొదటి పేజీ తరువాయి** : ఏ మాత్రం నైతికత ఉన్నా కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ- చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని ఎద్దేవా చేశారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు. కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పాలనను కోరుకుంటు-న్నారని అన్నారు.

# 8ఏళ్ల బాలికపై అత్చారం కేసు

**-మొదటి పేజీ తరువాయి** : ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దోషి దోమల రాముకు 21 ఏళ్లు జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా విధించింది. ఈ ఘటనపై 2018 ఫిబ్రవరిలో చిట్యాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. 2022 నుంచి నల్గొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి సోమవారం తీర్పు వెలువరించారు. బాధిత కుటు-ంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

# ఢిల్లీ ఎర్రకోటకు కాలుష్య నష్టం

**-మొదటి పేజీ తరువాయి:** దేశ రాజధాని నగరమైన ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణిస్తుండడంతో ప్రసిద్ధ ఎర్రకోటకు వేగంగా నష్టం కలుగుతోందని ఇటీవలి అధ్యయనం కనుగొంది. 17వ శతాబ్దపు స్మారక చిహ్నం ఎర్ర ఇసుకరాయి గోడలపై నల్లటి కాలుష్య కారకాలు ఏర్పడుతున్నాయని, ఇది దాని నిర్మాణ, సౌందర్య సమగ్రతను దెబ్బతీసేదిగా ఉందని ఇండో-ఇటాలియన్ నూతన అధ్యయనం పేర్కొంది. చారిత్రక స్మారకం అయిన ఎర్రకోటను 16391648 మధ్య కాలంలో మొగలు చక్రవర్తి షాజహాన్ కట్టించారు. నల్లటి కాలుష్య కారకాలలో జిప్సమ్, బాస్సనైట్, వెడ్డెలైట్, లెడ్, జింక్, క్రోమియం, కాపర్ వంటివి ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు. వాహన, సిమెంట్ కర్మాగార ఉద్గారాలు, నగరంలో నిర్మాణ కార్యకలాపాల వల్ల ఎర్రకోటకు కాలుష్య బెడద ఏర్పడుతోందని అవగతం అవుతోంది. ఢిల్లీలోని ఎర్రకోట నేడు తీవ్ర కాలుష్య ముప్పును ఎదుర్కొంటోందని ఈ అధ్యయనం ద్వారా తెలిసింది.

## బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**-మొదటి పేజీ తరువాయి:** బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# మేధా పాఠశాల మూసివేత

-సమాచారం తెలియక తల్లిదండ్రుల ఆందోళన

**హైదరాబాద్,సెప్టెంబరు 15:** అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఈ సమాచారం తెలియక సోమవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. పాఠశాల సీజ్ అయినట్లు- కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీసీ ఇస్తే ఇతర పాఠశాలలో చేర్పించుకుంటామని తెలిపారు. పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలకు 70 శాతం ఫీజులు చెల్లించినట్లు- వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు.

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

**-మొదటి పేజీ తరువాయి** : సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

**-మొదటి పేజీ తరువాయి** : ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించుకున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలించేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

**-మొదటి పేజీ తరువాయి:**తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్దరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

**-మొదటి పేజీ తరువాయి:** హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ బంద్‌కు మద్దతు

**-మొదటి పేజీ తరువాయి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రైవేటు- కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రైవేటు- కళాశాలలకు ఉందని చెప్పారు. విద్యావ్యవస్థను గత ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వమైనా యాజమాన్యాలతో చర్చించి వారికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. విద్యపై ప్రభుత్వ వైఖరిని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

**-మొదటి పేజీ తరువాయి:**అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు.

# ఆ ప్రాంతంలో నక్సలిజం అంతమైంది: అమిత్ షా

**-మొదటి పేజీ తరువాయి:**ఉత్తర జారండ్‌లోని బోకారో ప్రాంతంలో నక్సలిజం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సోమవారం అన్నారు. సోమవారం ఉదయం జార?ండ్‌కు చెందిన హజారీబాగ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు తుడిచిపెట్టుకుపోవడంతో నక్సలిజం ఈ ప్రాంతంలో తుడిచిపెట్టుకపోయినట్లేనని పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో సహదేవ్ సోరెన్ అలియాస్ పర్వేశ్, రఘునాథ్ హెంబ్రమ్ అలియాస్ చంచల్, బీర్‌సేన్ గంఝు అలియాస్ రామ్‌ఖేలవన్ హతయ్యారని, వారి మీద బూరి బహుమతి కూడా ఉందని పోలీసులు తెలిపారు. సహదేవ్ సోరెన్‌పై రూ. 1కోటి, రఘునాథ్ మీద రూ.25 లక్షలు, గంఝు మీద రూ. 10 లక్షల రివార్డు ఉందని ఐజి(ఆపరేషన్స్) తెలిపారు. బొకారో, గిరిదిహ్‌కు చెందిన పంతిత్రి అడవుల్లో కోబ్రా, హజారీబాగ్, గిరిదిహ్ పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికీ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం. గత రెండు రోజుల్లో భద్రతా బలగాల సిబ్బంది, నక్సల్స్ మధ్య జరిగిన రెండో ఎదురుకాల్పులు ఇవి. 'ఈ ఆపరేషన్ తర్వాత, ఉత్తర జార?ండ్‌లోని బొకారో ప్రాంతంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోయింది. త్వరలో యావత్ దేశం కూడా నక్సలిజం సమస్య నుంచి విముక్తం అవుతుంది' అని షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్ పెట్టారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజంను తుడిచివేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.

# నేపాల్ మంత్రివర్గ విస్తరణ.. ముగ్గురు కొత్త మంత్రులు ప్రమాణం

**-మొదటి పేజీ తరువాయి:** నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ సోమవారం నియమితులైన ముగ్గురు మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆ ముగ్గురిని కొత్తగా నియమితులైన తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కి(73) తన మంత్రివర్గంలోకి చేర్చుకున్నారు. కర్కి నేపాల్ తొలి మహిళా ప్రధానిగా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తర్వాత ఆమె కుల్మాన్ ఘీసింగ్, రామేశ్వర్ ఖనాల్, ఓం ప్రకాశ్ ఆర్యల్‌ను మంత్రులుగా చేర్చుకున్నారు. ఇదిలావుండగా ముగ్గురు నూతన మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఇక్కడి మహారాజ్‌గంజ్‌లోని శీతల్ నివాస్‌లోని రాష్ట్రపతి కార్యాలయంలో జరిగింది. ప్రమాణస్వీకారం తర్వాత ఆ ముగ్గురు తమ బాధ్యతలు చేపట్టారు. కుల్మాన్ ఘీసింగ్‌కు మూడు మంత్రిత్వ శాఖలు అప్పగించారు. అవి: ఇంధనం, జనవనరులు నీటిపారుదల, భౌతిక మౌలిక సదుపాయాలు రవాణా, పట్టణాభివృద్ధి. రామేశ్వర్ ఖనాల్ ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తారు. ఓం ప్రకాశ్ ఆర్యల్ హెూం వ్యవహారాలు, చట్టం, న్యాయం, పార్లమెంటరీ మంత్రిగా, కార్మిక, ఉపాధి, సమాజిక భద్రతా మంత్రిత్వ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. నేపాల్‌లో అవినీతి, సామాజిక మాధ్యమాల నిషేధానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'జన్ జెడ్' గ్రూప్ చేసిన ఆందోళనలో కనీసం 72 మంది చనిపోయారు.. ప్రధాని కె.పి.శర్మ ఓలి పదవీచ్యుతుడయ్యారు.

# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

**-సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశు రాములు**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి, ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొడతామని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జి పులిజాల పరశురాములు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానంలో వెట్టిచాకిరీ, భావ వ్యక్తికరణపై అంక్షలు, తెలుగు భాషపై అణచివేత, నిరంకుశ ధోరణులు కొనసాగాయని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులను రక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ నిజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిందన్నారు. 1946 నుంచి 1951 వరకు రైతులు, ప్రజలు నైజాం పాలనకు




వ్యతిరేకంగా పోరాడారన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచినట్టు తెలిపారు. మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏనాడు పాల్గొనని బీజేపీ చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. నిజాం, భూస్వాములు, జాగీర్దార్లు, జమీందార్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలు విరోచతంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్భంధాలను ప్రయోగిస్తుందని, రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, బాలయ్య, శ్రీరాములు, అంకూరి పరశురాములు, శివ, రామస్వామి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు,

# ఆర్టీసీ బస్ లో చెలరేగిన మంటలు.....తృటిలో తప్పిన పెను ప్రమాదం

**-బస్సులో 40 మందికి తప్పిన ప్రమాదం**

**-డ్రైవర్ అప్రమత్తమై... ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడంతో వారు సరైన సమయానికి చేరుకొని మంటలను ఆర్పడం జరిగింది.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 15 :-

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి నిజామాబాద్ వెతుతున్న ఆర్టీసీ బస్సు ఇచ్చోడ మండల కేంద్రానికి 3 కిలో మీటర్ల దూరంలో నిజామాబాద్ వెళుతున్న క్రమంలో..స్థానిక గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ దగ్గర బస్ ఇంజన్ నుండి పొగలు రావడం తో డ్రైవర్ అప్రమత్తమై హఠాత్తు గా బస్ ను రోడ్డు నిలిపి లో a బస్ లో 40 మందికి ప్రయాణికులను దించాడం తో ఎలాంటి కానీ ఎలాంటి ప్రా ణహాని





జరగలేదు..ఆర్టీసీ డ్రైవర్ ఫైర్ ఆఫీసు కు ఫోన్ చేయడంతో...ఫైర్ ఇంజన్ వచ్చి బస్ ఇంజన్ లో రేగుతున్న మంటలను ఆర్పివేయడం తో పెను ప్రమాదం తప్పింది...

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన తాంద్ర శంకర్ తన భూమిలో వేసిన సీసీ రోడ్డు బిల్లు అడ్డుకున్న అధికారుల పై చర్యలు తీసుకుంటూ, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ పంచాయతీరాజ్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్



సమర్పించాలని కలెక్టర్ సూచించారు .ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తన భూమిని ఇసుక రీచ్ లేదు కు కాంట్రాక్టర్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పై తీసుకున్నారని, గడువు ముగిసిందని ప్రస్తుతం తన భూమిలో రెండు వందల లారీల ఇసుక నిల్వ ఉందని, భూమి కౌలు ఇవ్వడం లేదని, తన సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సైదం మహేష్ సర్వే నెంబర్ 42 లో గల 20 గుంటల భూమికి అసైన్మెంట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హతను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగపురి రవి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1034 లో గల నాలుగు ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా తహసిల్దార్ ఓదెల కు రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన వెళ్లాలంటే ప్రజలకు తప్పని తిప్పలు

**-సరైన దారి లేక ఇబ్బందులకు గురవుతున్న కానిపర్తి ప్రజలు**

**-బురద, పేరుకుపోయిన గడ్డి లోనే నడక**

**-అధికారులు వెంటనే స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( సెప్టెంబర్ 15)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కనిపర్తి గ్రామంలో దట్టమైన పొలాల మధ్యలో పల్లె దవాఖాన 16.లక్షల వ్యయం తో నిర్మించినప్పటికి రోడ్డుకు 5.ఫీట్ల లోతులో పంట పొలాల మధ్యలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్( పల్లె దావకాన ) నిర్మించడం జరిగింది.ఈ భవనానికి కాలి నడక దారి లేక,చుట్టు ప్రహరీ గోడ లేక,గేటు






లేక, చీకటిలో విద్యుత్ దీపాలు లేక,మూడు సంవత్సరాలు గడుస్తున్న పట్టించు కోని అధికారులు వర్షపు నీరు, గడ్డి, పేరుకుపోయి పాములు, తేల్లు, కప్పలు, దోమల బారిన ప్రమాదము పొంచి వున్నది అని రోగులు, వృద్ధులు, పిల్లలు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,అధికారులు వెంటనే స్పందించి పునరుద్దరణ పనులు చేపట్టాలని అధికారులను కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరెడ్ల సీతారాంరెడ్డి,కత్తేర్ల క్రాంతి కుమార్, కోడిగూటి పున్నం చెందర్, బాగిర్తిపేట దిల్, జనగాని రోహిత్, దర్మల భాగ్యమ్మ, పొలబోయిన కట్టమ్మ, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నరైతాంగం

**-రైతులకు సకాలంలో అందని యూరియా**

**-వంగపల్లి రైతువేదికలో నిరాశతో వెనుదిరిగిన రైతులు**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( సెప్టెంబర్ 15)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులు ఉదయం నాలుగు గంటల నుండి యూరియా బస్తాల కోసం రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో పెట్టి యూరియా బస్తాల కోసం వేచి చూడడం జరిగింది. ఒక రైతుకు కేవలం ఒకటే బస్తా యూరియా ఇవ్వడం వలన ఒక ఎకరానికి మాత్రమే సరిపోతుందని భూమి ఎక్కువగా ఉన్న రైతులకు ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తే ఎలా సరిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాలామంది రైతులకు యూరియా బస్తాలు అందకపోవడంతో నిరాశతో వెనిదిరిగారు యూరియా బస్తాలు సకాలంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అయినా ప్రభుత్వం వెంటనే యూరియా బస్తాల పంపిణీ చేయవలసిందిగా రైతులు డిమాండ్ చేశారు.



## సేవేలక్ష్యం సేవే మార్గం అందరికి ఆపద్బాంధవుడు, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్



తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 15

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్దాంహుస్సేన్ మాట్లాడుతూ ఇటీవల మరణించిన మొహమ్మద్ భీబమ్మ11వ వాడకు చెందిన, దశదిన కర్మ నిర్వహిస్తున్న భాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి,50 కిలో,బియ్యం నిత్యవసర సరుకులు కుటుంబానికి అండగా ఉంటానని,భరోసాఇచ్చినరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుర్రు సంపత్, NSUI మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్, కుర్సపెల్లి అజయ్, ఆరిఫ్, రఫీ, రియాజ్, సలీం మాలిక్, సతీష్, రాకేష్, కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోపాల్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత అల్లూరి రామరాజు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

బీజేపీ నాయకులు ఏ.గోపాల్ రావు జన్మదినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజుతోపాటు పలువురు పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ బిజెపిని పటిష్టపరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, డి.నర్సింగ్ యాదవ్, డి.నర్సింగ్ రావు, జిల్లా, డివిజన్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న సోమవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

వాంకిడి, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని సొనాపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ పరిశీలించి, పనులను మరింత వేగవంతం చెయ్యాలని, ఆలస్యం చేయకుండా సమయానికి ఇడ్ల నిర్మాణాలు జరగాలని లబ్దిదారులకు ఆయన సూచించారు.కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యూత్ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, సోనపూర్ మాజీ సర్పంచ్ కినక సోము, యూత్ నాయకులు కినక శ్రీనివాస్, ఝాడే సునీల్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు, మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## కార్మిక ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం తీరని లోటు ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక



తెలంగాణ ఉద్యమకారుడు, కార్మిక హక్కుల కోసం జీవితాంతం పోరాడిన జీ. ఎల్లయ్య గారి మరణం కార్మిక లోకానికి తీరని లోటు అని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. కిష్టారెడ్డిపేటలో సంతాపం వ్యక్తం చేసిన ఆయన, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన తహశీల్దార్



వాంకిడి ,సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం కేంద్రంలోని సహకార సంఘాన్ని సోమవారం మండల తహశీల్దార్ డి.కవిత సందర్శించి, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా సకాలం లో ఎరువుల కూపన్లు జారి చేయాలని, రోజువారి ఎరువుల వివరాలను పట్టిక మీద ప్రదర్శించాలని వ్యవసాయ అధికారి గోపి కాంత్ ను కోరారు . ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై దుర్గం మహేందర్ బందోబస్తు కల్పించారు. సహకార సంఘం సింగల్ విండో చైర్మన్ పెంటు, వ్యవసాయ విస్తారణ అధికారులు , తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైన

-జన్నారం మండల వాసి

తెలంగాణ పత్రిక, జిల్లా అర్సీ, తుడుం జీతేందర్, సెప్టెంబర్ 15:



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ సీనియర్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం రోజున నల్గొండ జిల్లాలో జరిగినటువంటి 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరుపున వచ్చే నెలలో 09 నుంచి 12వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం మైసూర్ లో జరుగబోయే పోటీలలో పాల్గొననున్నారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ఇంచార్జ్ కార్యదర్శి పెద్దిరెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ జాల మనోహర్, చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. సీనియర్ జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన దుర్గం వినోద్ కుమార్, ను మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, తదితరులు, అభినందించారు.

## రైతులకు రుణాల చెక్కులు అందజేత

-చైర్మన్ కూచి సిద్దూ



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.

కోటగిరి మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘంలో 11 మంది రైతులకు ఖరీఫ్ సీజన్ 2025 సం: పంటకు చైర్మన్ రుణాలు మంజూరు చేశారు. మంజూరైన రైతులకు సహకార సంఘంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..... రైతులకు 782500 రూపాయల చెక్కులను అందజేశామన్నారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ కార్యదర్శి విట్టల్ పాలకవర్గ సభ్యుడు కొయిగూర్ శ్రీనివాస్,సభ్యులు సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వసతి గృహ సంస్థ సహాయ కార్యదర్శిగా బొమ్మెర తులసి ప్రసాద్

-సూర్యుని ప్యానల్ ఘన విజయం

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ నగరంలోని పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ ఎన్నికల్లో సూర్యుని గుర్తు ప్యానల్ ఘన విజయం సాధించింది.. ఇందులో సహాయ కార్యదర్శిగా బొమ్మెర తులసి ప్రసాద్ ఎన్నికయ్యారు.. తులసి ప్రసాద్ కు అత్యధికంగా 440 ఓట్లు వచ్చాయి.. తులసి ప్రసాద్ ఎన్నిక పట్ల ఆయన స్నేహితుల గ్రూప్ ఓన్లీ తులసి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాలను ఎన్నికల అధికారి గంగాప్రసాద్ ప్రకటించారు. అధ్యక్షుడిగా దీకొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గంట్యాల వెంకటనర్సయ్య, కోశాధికారిగా కన్నరాజుతో పాటు ఎనిమిది మంది సభ్యులుగా గెలుపొందారు. అధ్యక్షుడు యాదగిరికి 441 ఓట్లు రాగా ఆయన సమీప అభ్యర్థికి 236 ఓట్లు వచ్చాయి..

# బీఎంఎస్ పోరాటం ఫలించింది

కరీంనగర్, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక) :




భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవకాశంలో ఆయన మాట్లాడుతూ తూనిక ఆకుపై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఎట్టకేలకు బీఎంఎస్ పోరాటం ఫలించిందని తెలిపారు. రాష్ట్రంలో బీడీ పరిశ్రమపై 10 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని, ఈ పరిశ్రమను చేతివృత్తుల పరిశ్రమగా పరిగణించాలని బీఎంఎస్ తరఫున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. రానున్న రోజుల్లో బీడీ ఉత్పత్తులపై కూడా జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, మొగిలిపాలెం తిరుపతి, నక్క అరుణ్, ఆకుల తిరుపతి, దేవరనేని మహేందర్ రావు, నాగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎస్సార్ నాయక్ నగర్ లో సమస్యలపై నిరసన తెలియజేసిన నాయకులు

-సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్

సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక) :




ఈరోజు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా గతంలో ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కరించకపోవడంపై నిరసన తెలియజేసిన ఎస్సార్ నాయక్ నగర్ వాసులు ఈరోజు కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి గారు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయానికి తరలి వెళ్లి సమస్యలు పరిష్కరించలేదని నిరసన తెలియజేయడం జరిగింది కాలనీలో పారిశుద్ధ్య సమస్య అధికంగా ఉండటంతో గతంలో పలుసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తున్నారని అలాగే గడ్డి దెబ్బలు మట్టి కుప్పలు రకరకాల సమస్యలు కాలనీలో ఉండడంతో వర్షాకాలం దారుణంగా సీజనల్ వ్యాధులు ప్రబలి ఆసుపత్రులు ఫాలో అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ గారు, పివి భాస్కర్ రెడ్డి గారు, కండక్టర్ వెంకటేశ్వరరావు గారు, కూరపాటి ప్రభాకర్ గారు, సదానంద చారి గారు, కిషోర్ గారు, సైదా గారు, సింహాచలం గారు ప్రవీణ్ గారు, సోమేశ్వరరావు గారు, నూకరాజు చారి గారు, కనక రత్నం గారు తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు. అనంతరం కమిషనర్ నరసింహ గారు రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ప్రజావాణికి వచ్చి ఈ నిరసన తెలుపుతున్న సమయంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి గారు మద్దతు ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు సురేష్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

# సంచార చేపల విక్రయ వాహనముని ప్రారంభించిన







-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తుంది. ఇందులో భాగంగా మహిళలతో వివిధ వ్యాపారాలు చేయించేలా శిక్షణ ఇప్పిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సంచార చేపల విక్రయ వాహనాలను ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చన కి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సోమవారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షల విలువ గల ఈ వాహనాలను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం తో అనుసంధానం చేసి. 60 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల రూపాయలకే మహిళా సంఘాలకు కేటాయించనున్నారు. ఈ నాలుగు లక్షల రూపాయలను సైతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను ఇప్పించనుంది. .అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం అని దాని ద్వారా సరఫరా సులభతరం అవుతుందని దీని ద్వారా చాపలు ఎక్కడ ఆర్డర్ పెట్టిన అక్కడికి తీసుకువెళ్ళి ఇచ్చే ప్రక్రియ ఈ వాహనం ద్వారా కొనసాగుతుందని ఈ తరుణంలో మంచి నాణ్యమైన చాపలు లబ్దిదారులకు . చేరుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య రంగానికి ముదిరాజ్ కులస్తులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. డిఆర్డిఏ ద్వారా అనేక వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఉందని దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్, డి ఆర్ డి అధికారి రవి, మత్స్య శాఖ అధికారి నరేష్ తో పాటు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులపై శాస్త్రీయ అవగాహన

కొడకండ్ల సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక):



మండలంలోని నర్సింగాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో ఎరువులపై రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తలు, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని రైతులకు పంటల ప్రస్తుత పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలు, ఆధునిక సాగు పద్ధతులపై విస్తృతమైన అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం పంటలు వర్షాల అసమాన పంపిణీ కారణంగా వివిధ సమస్యలను పంటలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి పంటలు ఎదుగుదలలో వెనుకబడి ఉన్నాయని, మిగతా ప్రాంతాల్లో అధికతేమ వల్ల వరిలో చీడపీడలు, పత్తిలో జాసిడ్, తెల్లతెగులు ప్రబలుతున్నాయని వివరించారు.రైతులు సమయానికి సరైన ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ విధానాలు పాటిస్తే, పంటల నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. నానో ఎరువులపై గురించి వివరిస్తూ నానో యూరియా మరియు నానో డి.ఏ.పీ వినియోగంపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు, కోరమాండల్ ప్రతినిధులు వివరిస్తూ ఒక లీటర్ నానో యూరియా 45 కిలోల యూరియా ప్రభావం చూపిస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధన, పంటలకు తక్షణ పోషకాల అందుబాటులోకి (ఫోలియర్ స్ప్రే ద్వారా) వస్తుందని వివరించారు. నానో ఎరువుల వాడకంతో నేల నాశనం తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. కోరమాండల్ ప్రతినిధులు రైతులకు నానో ఉత్పత్తుల వాడకం విధానం, మోతాదు, సమయాన్ని వివరించి, ఫీల్డ్ డెమో ద్వారా ప్రత్యక్ష అనుభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాములు మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, కోరమాండల్ కంపెనీ నుండి డివిజనల్ అగ్రోనామిస్ట్ డా.సుధాకర్ రెడ్డి, సీనియర్ అగ్రోనామిస్ట్ వినోద్, జోనల్ మేనేజర్ సజ్జన్ కుమార్ , వ్యవసాయ విస్తరణాధికారి సరిత, గ్రామానికి చెందిన రైతులు కప్పల లింగయ్య, రంగయ్య, సోమనర్సయ్య , బూరుగు రాములు, పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

-డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక



పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు HMWS&SB మేనేజర్ అరుణ్‌కుమార్, GHMC శానిటేషన్ సూపర్వైజర్ పవన్, SFA సాయి గార్లతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ లైన్ చెత్తతో మూసుకుపోవడం వలన మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తున్న విషయాన్ని గుర్తించిన కార్పొరేటర్ గారు, వెంటనే GHMC సిబ్బందిని పురమాయించి పూడికతీత పనులు చేయించారు.తరువాత కాలనీవాసులు పారిశుద్ధ్య కార్మికులు రోడ్లను సరిగా శుభ్రం చేయడం లేదని తెలియజేయగా, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు సంబంధిత సిబ్బందిని హెచ్చరించి ఎ కాలనీలో ప్రతి రోజూ రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, పనిలో అలసత్వాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

# తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

`CPIరాష్ట్ర సమితి సభ్యులు -మేకల దాసు

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15,తెలంగాణ పత్రిక:

లక్షెట్టిపేట లోని ఉత్కూరు చౌరస్తా లో తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ జెండా ను సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలి, సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుంది ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలి తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు జాగీర్దాలు దేశముఖ్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందే ఈ పోరాటం, పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగినది భువనగిరిలో జరిగిన. ఆంధ్ర మహాసభ ద్వారా





తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మొహియుద్దీన్ లు గేరిల్లా దళాలను ఏర్పాటు చేసి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారు పోరాట ఉద్యమస్ఫూర్తిగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగినది భారత దేశ స్వాతంత్రం రావడం జరిగింది కానీ ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి హిందూ ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తూ చెప్పడం జరుగుతుంది. స్వాతంత్రం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదు ఆ చరిత్ర వారికి తెలియదు ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర కర్ణాటక ఉండేది ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలి ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి పి ఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం,ఏఐటీయూసీ మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి,రవికిరణ్, దుర్గం దేవ దాస్,తిప్పని సత్తయ్య, బైరీ రాజన్న,ఐలయ్య,లచ్చన్న, శివ లు పాల్గొన్నారు.

# జేఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా విఘ్నేశ్వర నవరాత్రులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 17( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ పంచాయతీలో జవహర్లాల్ మెమోరియల్ అసోసియేషన్ (జేఎంఏ) ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రులు అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 5 లక్షల రూపాయలు వ్యయం చేసి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా నూతన సెట్టింగులతో నిర్మాణం చేసి భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రతిరోజూ పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో వాతావరణం భక్తిమయంగా మారింది. ఈ ఉత్సవ ప్రత్యేకత ఏమిటంటే



మతపరమైన ఐక్యతకు నిదర్శనంగా ముస్లింలు, క్రిస్టియన్లు, హిందువులు సహా వివిధ మతాల యువత కలిసి పాల్గొన్నారు. దాదాపు వెయ్యిమందికి పైగా భక్తులకు నారాయణ సేవ (అన్నదానం) నిర్వహించడం విశేషం. అంతేకాక, బాబు క్యాంప్ ఏరియాలో మొహరం, కృష్ణాష్టమి వంటి ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను కూడా సమన్వయంతో విజయవంతంగా జరిపిన అనుభవం జేఎంఏ కమిటీకి ఉందని స్థానికులు అభినందించారు. జేఎంఏ కమిటీకి చెందిన సదా, శివ, పాషా, ఇమ్మడి కృష్ణ, నరసింహారావు, మురళి, మహేష్, కిరణ్, సలీం తదితర యువత చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంగారెడ్డి దామోదర్ రాజనర్సింహ ఇంటిని నిర్బంధం అంగన్వాడి కార్యకర్తలు

సంగారెడ్డి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్నటువంటి అరాచకాలు మంత్రులు ఎలక్షన్ల మూమెంట్లో ఇచ్చినటువంటి హామీలను నిలవంచకపోవడంతో, తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాయల నరసింహ ఇంటి ముందు, అంగన్వాడి కార్యకర్తలు మరియు ఆపైన ఉన్నటువంటి అధికారులు భారీ ధర్నాలో పాల్గొన్నారు. ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేస్తే ఎవరికి ధర్నా రారని అలాంటప్పుడు ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎందుకు వాగ్దానాలు చేయాలని కార్యకర్తలు మండిపడ్డారు. తెలంగాణలో ఆంధ్ర కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తామని చెప్పినటువంటి ఈ నాయకులు ఇప్పుడు చేస్తున్నటువంటి పని ఏంటంటే అన్ని దొంగ పనులు చేస్తున్నారని కార్యకర్తలు తెలిపారు. హామీ ఇచ్చినటువంటి పరిష్కారాలను ఏది కూడా చేయకుండా వారి వారి విధానాల్లో వారి వారి



జిల్లాలో తిరుగుతున్నారు కాబట్టి ఓన్లీ ఓపెనింగ్ మాత్రమే మంత్రులు చేసేటటువంటి పని ఏంటంటే ఓన్లీ ఓపెనింగ్ లు మరియు స్థానిక సంస్థల ఎన్నికల గురించి చెప్పడం మాత్రం ఎలా గెలవాలి ఏం చేయాలి అని ఆలోచన దూరంలో చెప్పడమే తప్ప వాగ్దానాలు ఇచ్చినటువంటి పనులు ఒకటి కూడా చేయలేదని మహిళలు మండపడ్డారు. ఒక రాజకీయ వ్యవస్థ ఉందంటే ఆ రాజకీయ వ్యవస్థలు ఒకసారి ఇచ్చినటువంటి పలు అంశాలపై ప్రశ్నించి వాటిని వివరించి ప్రజలకు హామీ ఇచ్చేలా ఉండాలని తెలిపారు. లేనిపోని హామీలు ఇచ్చి మేము కాంగ్రెస్ పార్టీలో ముందంజలో ఉండాలని చెప్పుకోవడం తప్ప చేసేది ఏం లేదని శూన్యం. ప్రతి సంవత్సరం జరిగేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గెలుస్తా లేదా అని సమాలోచనలో పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో చూసినటువంటి ప్రత్యేక ప్రసార విభాగంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు మూడు సీట్లు తప్ప వేరే గెలిచే పని లేదని తెలుపడం జరిగినది. ఇలాంటి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుంది? రాహుల్ గాంధీ ఏం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు అని ఆలోచనలో ప్రజలు ప్రభుత్వం నెస్టిగా ఆలోచించి ప్రయత్నాలకు చేకూర్చే లాగా చేయాలని ఆయన తెలిపారు.

# మహాలక్ష్మి పథకం హుళక్కేనా

-బతుకమ్మ చీరలతో సరిపెడతారా

మణుగూరు సెప్టెంబర్ 15, తెలంగాణ పత్రిక.

ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకాన్ని ఎవరూ ప్రస్తావించడం కనిపించడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ తోపాటు ఎమ్మెల్యేలు కూడా మహాలక్ష్మి పథకం పేరెత్తడం లేదు. చాలా మంది .మహిళలు ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తారని అనేకసార్లు అడిగారు. ఇప్పుడు మహిళలెవ్వరూ కూడా ఆ ప్రస్తావన తీయడం లేదు. తాజాగా బతుకమ్మ పండుగకు కానుకగా ప్రతీ ఆడపడుచుకు రెండేసి చీరలు పంపి చేయనున్నారు. ఇందుకోసం కరీంనగర్ సిరిసిల్ల చేనేత కార్మికులకు సుమ్స్ సుమారు ఆరు వేల మంది కార్మికులకు ఈ సందర్భంగా ఉపాధి కల్పిస్తూ చీరలు తయారు చేయించారు. అట్టి వాటిని ప్రతి జిల్లాకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసిన నేపథ్యంలో ఇక మహాలక్ష్మి పథకం ఉండదనే ప్రచారం జరుగుతోంది. రూ.800లు విలువ చేసే చీరను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆడపడుచులకు పంపిణీ చేస్తూ ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

**రూ. 25000 లు మహాలక్ష్మి పథకం**



ఈ పథకం కింద ప్రతీమహిళకు ప్రతీనెల రూ 2500లు అందజేస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ప్రచారం జరుగుతున్న చీరల పంపిణీ కార్యక్రమంతో పలువురు మహిళలు..మహాలక్ష్మి పథకం హుళక్కేనా అని ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే చీరల పంపిణీ కార్యక్రమం తోపాటు మహాలక్ష్మీ పథక వివరాలు ప్రకటించాల్సి ఉంది. కానీ ఆ విషయం ప్రస్తావించకుండా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రచారంలోకి తేవడంతో పలువురు మహిళలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక్కో చీర సుమారు రూ. 800లు ఉంటుందని చెబుతున్నారు. ఇదిలావుంటే గత ప్రభుత్వం పూర్తిగా నాసిరకం చీరలు పంపిణీ చేయడంతో పలువురు మహిళలు అట్టి చీరలను వంట సమాగ్రికి కొందరు పాత బట్టల వ్యాపారులకు అమ్ముకు న్నట్లు అప్పట్లో సర్వత్రా ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి ఒక్కో చీర నుంచి రూ. 900 లు రాష్ట్ర ఖజానాకు మిగులుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

**చీరల పంపిణీ సజావుగా జరగాలి..?**

చీరల పంపిణీలో ఏమేరకు పారదర్శకత ఉంటుందో చూడాలని పలువురు ఎదురు చూస్తున్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టనున్న చీరల పంపిణీ కార్యక్రమం ఎవరీ అజమాయిషీ లేకుండా నేరుగా ఆడబిడ్డలకు అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్న దృష్ట్యా అవినీతికి తావులేకుండా పంపిణీ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని పలువురు మహిళలు కోరారు. పక్క (ఆంధ్రప్రదేశ్) రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికార యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు స్వయంగా లబ్ధిదారులని కలిసి పెన్షన్ డబ్బులు అందజేస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా చీరల పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## " విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేసిన ఉపాధ్యాయుడు

సదాశివనగర్, సెప్టెంబర్15(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు సహేందర్ నాథ్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,హరిజనవాడ పాఠశాల కు చెందిన విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకరీత్యం ఉండటం కొరకు హిందీ దినోత్సవం సందర్భంగా ప్లేట్లను వితరణ చేయడం జరిగిందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్,నాగరాజు,రాజయ్య,శ్రీనివాస్,స్వర్ణలత,ఆస్మా,కార్తీక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ అందచేత




సెప్టెంబర్15(తెలంగాణ పత్రిక):

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు విలువ గల ఫర్నీచర్ ను ఉపాధ్యాయులకు అందచేశారు. పాఠశాల అభివృద్ధి కి తమ వంతుగా ఫర్నీచర్ అందచేసినట్లు రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు.అదే విధంగా తమ పాఠశాలకు ఫర్నీచర్ అందచేసినందుకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియచేశారు.ఇలాగే గ్రామ పౌరులు కూడా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లో భాగం కావాలని ఉపాధ్యాయులు కోరారు.కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు అగ్గన్నగారి వెంకట్రామారెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు కాంతారెడ్డి,భూపాల్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,రామురెడ్డి,అయ్యపు రెడ్డి,జి. హెచ్.ఎం మీనాక్షి,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రేగోడుపిఎసిఎస్ఇన్చార్జి చైర్మన్ గా ఎండి జియావుద్దీన్



( తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్15).

మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఇన్చార్జి చైర్మన్గా ఎండి జీయవద్దీన్ పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు తనకు రేగోడు పిఎసిఎస్ ఇన్చార్జి చైర్మన్ గా నియమించారని తెలిపారు, ఇప్పటివరకు ఉన్న పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ కు తొలగించి నన్ను రేగోడు పిఎసిఎస్ ఇన్చార్జి చైర్మన్గా నియమించారని తెలిపారు. తనకు పిఎసిఎస్ ఎలక్షన్ల వరకు కొనసాగిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో రేగోడ్ పిఎసిఎస్ సిబ్బంది హనుమంతు ఉన్నారు.

## ఏసిఎఫ్ ఆది - ఫ్రెండ్స్ చేయూత ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు బెంచీలు డిక్షనరీ లు అందించిన - ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 15



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు ఈ డిక్షనరీలు స్థానిక మాజీ ఉప సర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు తమ తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు అందజేయగా వాటిని ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థుల చేతికి అందజేసి ఉపేంద్ర బాబు ని శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఏ సి ఎఫ్ ఆది -ఫ్రెండ్స్ చేయూత ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కొత్త బెంచీలు అందజేశారు ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ కీసరి లక్ష్మి కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

## పెన్షన్ హామీ అమలు చేయాలంటూ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



పటాన్చెరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ, గత ఎన్నికలలో రాష్ట్రంలోని పింఛన్‌దారులందరికీ పెన్షన్ పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా ఆ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. పెన్షన్ పెంపు విషయంలో సీఎం ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో వికలాంగులు, వృద్ధులు, చేయూత పింఛన్‌దారులు, ఒంటరి మహిళలు రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు చేసి తమ హక్కు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొల్లూరు రాజు, లింగం, వికలాంగులు, చేయూత పింఛన్‌దారులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలపై అవగాహన సదస్సులో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు



సదాశివపేట,సెప్టెంబర్ 15,(తెలంగాణ పత్రిక)

ఆదివారం నాడు సదాశివపేట పట్టణంలో స్థానిక బసవ సేవా సదన్ లో రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ స్లాబుల తగ్గింపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు కుటుంబాలకు మేలు చేస్తుందని, దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు 3వేలు నుంచి 4 వేల వరకు లాభం చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తమ దుకాణాలలో స్వదేశీ వస్తువులు మాత్రమే అమ్మబడును అని బోర్డు పెట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, జిల్లా నాయకులు కొండాపూర్ జగన్, నెమలికొండ వేణుమాధవ్, తోట చంద్రశేఖర్, చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్, పోల వెంకటేశం, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఆదిత్య, పట్టణ వ్యాపార సంఘాల సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దారుల సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదని నిర్మల్ జిల్లా ఎమ్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి జి. మహేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండల కేంద్రమైన ముధోల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేసి తహసిల్దార్ శ్రీలత కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 2 సంవత్సరాలు కావస్తుందన్నారు. చాలా రోజులుగా అర్హులైన పింఛన్ దారులకు కొత్త పింఛన్ లను పెట్టుకునే వెసులుబాటును కల్పించాలన్నారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4వేల చొప్పున వెంటనే పింఛన్ లను పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంబుల సాయి ప్రసాద్, తుకారం, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పింఛన్ హక్కుల పోరాట సమితి సభ్యులు, వితంతువులు,వృద్ధులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ మల్లెపూల నరసయ్య

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 15 :-



ఇచ్చోడ మండలలోని స్థానిక గ్రంథాలయం ను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య వారితోపాటు ఇచ్చోడ మండల అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫ్ మరియు వాళ్ళతోపాటు కాంగ్రెస్ నాయకులు చాలె ప్రభాకర్ షేక్ మహమూద్ ప్రవీణ్ రెడ్డి ఆశన్న షిఫ్ మహమూద్ బత్తుల అశోక్ పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కొణిజర్ల పోలీసులపై చర్యలేవి

-రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసనలు ఉధృతం చేస్తాం

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 15



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అనుబంధం టియుడబ్ల్యుజే (హెచ్ -143) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సోమవారం ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశమైన ప్రెస్ క్లబ్ కార్యవర్గం పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న పోలీస్ చర్యలను తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగిర్ మాట్లాడుతూ ఇటీవల వార్త కవరేజ్ కోసం కొణిజర్ల గ్రామానికి వెళ్లిన టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు పై నిరంకుశంగా పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ప్రవర్తించి తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి వెనకాడబోవని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్ణయం మేరకు త్వరలో మా కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రెస్ క్లబ్ వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి బజ్జూరు శ్రీనివాసరావు, కోశాధికారి బొబ్బిలి రాకేష్, ప్రచార కార్యదర్శి ఎం.డి. సాలార్, క్లబ్ ప్రధాన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి సమస్యల పరిష్కారం కోసం మీవేంటే నేనుంటా

-చెట్టిపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

మంగపేట,సెప్టెంబర్14 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం...పేద ప్రజల ను అభివృద్ధి పథం వైపు నడిపించడం లో నిరంతరం ప్రజలతో కలిసి నడుస్తుదని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో అన్నారు. పేద ప్రజల కనీస అవసరమైన గూడు (ఇల్లు) నివాస యోగ్యంగా నిర్మించే ఉన్నత లక్ష్యం తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకుంది. అందులో భాగంగానే మొదటి విడతగా కొందరు లబ్ధిధారులకు ఇందిమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో మిగతా వారికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క కృత నిశ్చయముగా వున్నారు. అందులో భాగంగానే మొదటి విడతలో మంజూరు అయిన ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయ్యాయి, ఇండ్ల నిర్మాణం లో లబ్ధిదారులకు ఏలాంటి సాంకేతిక సమస్యలు కానీ, అధికారుల వల్ల సమస్యలు తలెత్తినా,లబ్ధిధారులు ప్రభుత్వం సూచించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే దశలలో బిల్లులలో ఆలస్యం కానీ, ఇంకే రకమైన సమస్యలు వచ్చినట్లయితే మీ సమస్యలను నివృత్తి చేయుటకు నేను మరియు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి అందుబాటులో ఉంటుంది మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా నేను మీకు అన్ని విధాలుగా సహకరిస్తాను. మీరు నన్ను సంప్రదించగలరు.

## భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండానే

-వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించడం తగదు..

-సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజల తరఫున పోరాటాలు నిర్వహిస్తాం..

-సదాశివపేట లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ..

-సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్.

సదాశివపేట, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక )



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఎర్రజెండా పార్టీ నాయకత్వన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు సదాశివపేట సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసులో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే చెప్పు చెప్పుకోదగ్గ పోరాటం సాయుధ రహితంగా పోరాటం అని అన్నారు 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల వరకు ఈ పోరాటం జరిగింది అన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం ఎర్రజెండా పార్టీ నాయకత్వం ఈ పోరాటం కొనసాగింది అని అన్నారు ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు వీర మరణం పొందారని అన్నారు ఈ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది అన్నారు. దున్నే వాడికి భూమి ఉండాలని నినాదం ఈ పోరాటం నుంచే వచ్చింది అన్నారు. కానీ ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు అన్నారు బిజెపి పార్టీ వారు మాత్రం ఈ పోరాటాన్ని మతోన్మాద కోణంలో చిత్రీకరించి ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు ఈ పోరాటంలో బిజెపి పార్టీ నాయకత్వం ఏ ఒక్కరు కూడా పాల్గొనలేదు పోరాటంలో పాలు గొన్నని వారికి మాట్లాడే అర్హత లేదు అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం బిజెపి ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు . తెలంగాణ ప్రాంతంలో నైజాంకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులని ఊరు వాడ ప్రజలకు తెలుసు అన్నారు సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజల తరఫున ప్రజా సమస్యల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనిల్ భూషణం శ్రీకాంత్ మోహన్ మల్లేశం దశరథ్ శేఖర్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధులు, వికలాంగుల మహాధర్నా







కొడిమ్యాల సెప్టెంబర్ 15. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండల.తహసీల్దార్ కార్యాలయం ఎదుట పింఛన్‌దారులు భారీగా మహాధర్నా వికలాంగులు, వృద్ధులు, నేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు చేయూత పింఛన్‌ను వెంటనే పెంచాలని డిమాండ్ చేసూవిహెచ్పీఎస్.ఎమ్మార్పీఎస్.నాయకత్వం లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట పింఛన్‌దారులు భారీగా మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు బండారి నరేష్ నేతృత్వంలో చేపట్టారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."పెన్షన్ పెంచని సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి!"ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ.4000 వరకూ పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచినా ఇప్పటికీ హామీలను అమలు చేయలేదు" అని ఆరోపించారు.ఇక కండరాల క్షీణత ఉన్న వ్యక్తులకు రూ.15,000 పెన్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచకపోవడాన్ని 'ప్రభుత్వ నిర్లక్ష్యం'గా పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని నినాదాలు చేపట్టారు. అనంతరం కొడిమ్యాల ఎమ్మార్వోకు.వినతిపత్రం అందజేత.ధర్నా అనంతరం, వృద్ధులు, వికలాంగులు ప్రభుత్వానికి తమ గోడు తెలియజేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. "పెన్షన్ దారుల కష్టాలను ప్రభుత్వం గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ఈ వినతిపత్రాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ మహాధర్నాలో పాల్గొన్న ముఖ్య నాయకులు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి నరేష్.విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు మేక అంజన్న.అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు కొత్తూరి స్వామి.డైరెక్టర్ పర్లపెల్లి ఆనందం.ప్రధాన కార్యదర్శి దుబ్బాక అరుణ్.ఉపాధ్యక్షుడు చిర్ర సుధాకర్.అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎలగుర్తు రవి.సీనియర్ నాయకులు పర్లపెల్లి ప్రభుదాస్, నేరెళ్ల మహేష్, జలిగపు శేఖర్, గుండు దేవన్న.చేయూత పింఛన్దారులు. సురుగు లక్ష్మీరాజా, కొత్తూరు ఆనందం, పెంట రాజయ్య, లింగాల లింగయ్య, కనకయ్య, మమత రాజవ్వ, శాంతవ్వ, మల్లేశ్వరి, కవిత, విజయ తదితరులు. పాల్గొన్నారు.

# ఆసరా పెన్షనన్లపై తాడోపేడు తేల్చుకుంటాం

-జగిత్యాలలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15

ఆసరా పెన్షన్లు పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌనం విడి పెన్షన్ వెంటనే పెంచాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా జగిత్యాల తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆసరా పెన్షన్ దారులతో కలిసి ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ



ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6వేలు చేయుత పెన్షన్ దారులకు 4వేలు పెంచుతామని హామీ ఇచ్చిఅమలు చేయడం మరిచారన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని కోరారు. పెన్షన్లు పెంచకపోతే రానున్న స్థానిక ఎలక్షన్లో పెన్షన్ దారుల అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని ఓడ కొడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పెన్షన్ దారులతో కలిసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, వీహెచ్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, దివ్యాంగులు రాజేష్, మణికంఠ, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్ లో మెడికల్ క్యాంప్

-వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రముత్తంగా ఉండాలి

-పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 15 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.



క్యాంపులో 65 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు 8 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించడం జరిగింది వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, బ్రహ్మానందరెడ్డి ,ఎమ్మెల్హ్పి డా ఇంద్రయని, ప్రశాంత్, రాథోడ్ సుభాష్, ( హెచ్ఎ), ఆశలు మరియు,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మై భారత్ ఆధ్వర్యంలో అమ్మ పేరున ఒక మొక్క నాటుదాం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 జూలపల్లి

మై భారత్ పెద్దపల్లి మరియు శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “ఏక్ పేడ్ మా కె నామ్” (ఒక మొక్క అమ్మ పేరున నాటుదాం) కార్యక్రమంలో భాగంగా స్థానిక జూలపల్లి మండల్ మోడల్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా మోడల్ స్కూల్ కి వెళ్లే దారిలో ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్ వి సరిత గారు మాట్లాడుతూఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే




కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని యువకులకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అభిషేక్ గారు మాట్లాడుతూ మొక్కలు నాటడం మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుమార్ సార్ తిరుపతి సార్ సునీత మేడం శ్రీలత మేడం తదితరులు యూత్ కార్యదర్శి సిద్ధార్థ రాహుల్ అనుదీప్ యూత్ సభ్యులు లక్ష్మణ్ రాకేష్ నితిన్ యువకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో మతోన్మాద పాలకులకు గుణపాఠం చెప్పాలి

-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే యూరియా కొరత

-ప్రజా పోరాటాలతో పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలి

-ఎం సి పి ఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట సెప్టెంబర్ 15 తెలంగాణపత్రిక

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక మతోన్మాద పాలకుల పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎం సి పి ఐ (యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. నర్సంపేట ఓంకార్ భవన్ లో



కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో గాని మతం ముసుగులో కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు చైతన్యంతో ఆలోచించి ప్రజా వ్యతిరేక పాలక పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరినారు. స్థానిక సమస్యలపై గ్రామాల్లో సర్వేలు నిర్వహించి పరిష్కరించే విధంగా పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. డివిజన్ లో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి డివిజన్ కమిటీ సభ్యుడు ముందుకు కదలి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్,గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, అల్లి సాహెబ్,కర్నే సాంబయ్య, బత్తిని కుమారస్వామి,బుడిమె సురేందర్, సీతారాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 నూతన అధ్యక్షుడిగా కోలకాని మహిపాల్ ఏకగ్రీవ ఎన్నిక

-జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 14: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో యూనియన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 (తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. గత పాలకవర్గ పదవీకాలం పూర్తవడంతో జరిగిన ఈ ఎన్నికల్లో, కోలకాని మహిపాల్‌ను నూతన అధ్యక్షుడిగా యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమాన్ని టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మహిపాల్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నూతన అధ్యక్షుడు మహిపాల్, “జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించేందుకు, యూనియన్ అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేస్తాను” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బూర్ల రమేష్, గౌరవ అధ్యక్షుడు సతీష్ రావు, చొప్పదండి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుండు శేఖర్, దీకొండ శేఖర్, బూస గణేష్, నాగార్జున, గవాస్కర్, బర్ల నరేష్, కృష్ణ, సూర్య, కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను మండల ప్రజలు వినియోగించుకోవాలి

-సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

తేదీ 17-09-2025 రోజున సమయం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు స్థానిక గంభీరావుపేట షాది ఖానా లో గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వున్న గంభీరావుపేట, ముస్తాబద్, వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ( సెస్ )విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ను ఏర్పాటు చేస్తున్నట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి తెలిపారు. ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరు అయ్యి వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉండడంతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇట్టి వేదిక లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక-2 (సిజిఆర్ఎఫ్ - 2)నిజామాబాద్, ఛైర్ పర్సన్ హాజరు అవుతారని తెలిపారు.

# నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15



జగిత్యాల పట్టణం మార్కండేయ టెంపుల్ లోని శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ ఆహ్వాన పత్రికను జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ కి, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డికి అందజేసిన కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు జరపాలి అని నిర్ణయించుకున్నామని ఇట్టి కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారి కృపకి పాత్రులు కాగలరని కోరారు.

# మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడి



మంగపేట సెప్టెంబర్15 (తెలంగాణ పత్రిక)

మండల తాసిల్దార్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ చేయూత పెంచేదారుల ఆధ్వర్యంలో ముట్టడి చేయడం జరిగింది హాజరై విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు గాజుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హెూదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2000 నుండి 4,000 కు 4000 నుండి 6 వేలకు పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పింఛన్దారుల చేత ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు పెన్షన్ పెంచడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని హెచ్చరించడం జరిగింది ఈరోజు తాసిల్దారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది,ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ మండల నాయకులు వితంతులు హృద్దులు సుమారు అరవై మంది పాలుగొనడం జరిగింది.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ నాయక్ నియామకం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 15 :-





ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఐబ్స్) తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ ఉమేష్ జాధవ్, రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జిల్లాల అధ్యక్షులు, సంఘంలోని సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బాధ్యతతో నిర్వర్తిస్తానని, నిబద్ధతతో, కృషితో, సమర్థతతో పనిచేస్తానని సేవాలాల్ నాయక్ స్పష్టం చేశారు. అలాగే సంఘ బలోపేతం కోసం అందరి ఆశీర్వాదాలు, సహకారం కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాస్థాయి యోగ పోటీల్లో రబింద్ర విద్యార్థుల ప్రతిభ




ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

జిల్లాస్థాయి యోగ పోటీల్లో రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు. ఇటీవలే తానూర్ మండల కేంద్రంలో జిల్లాస్థాయి యోగ పోటీలను నిర్వహించారు. దీంతో అండర్ 14-16 బాలికల విభాగంలో కే వాత్సల్య, మధుప్రియ, ఎస్.యోగేశ్వరిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో, బాలుర విభాగంలో జే.మహేష్ మొదటి స్థానంలో నిలిచాడు.అండర్ 12-14 బాలుర విభాగంలో కె.మద్నేష్ మొదటి స్థానం, బాలికల విభాగంలో శ్రేయ నాల్గో స్థానంలో నిలిచాడు. అండర్ టెన్ 10- 12 విభాగంలో పవన్, ఆమానియా ఐదో స్థానంలో సాధించారు. ఈ సందర్భంగా యోగ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ భీమ్ రావు దేశాయ్, పోతన్న యాదవ్ , ఉపాధ్యాయులు అభినందించారు

## తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేసిన దివ్యాంగులు



కొడకండ్ల సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక):

ఎంఆర్పీఎస్ , వీహెచ్పీఎస్ అగ్రనాయకత్వం పిలుపు మేరకు సోమవారం మండలంలోని దివ్యాంగులు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేశారు. కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులు ధర్నా నిర్వహించారు.వికలాంగుల హక్కుల పోరాట సంఘం ( వీహెచ్పీఎస్) మండలాధ్యక్షుడు రవి మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ రూ 6 వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు దారులకు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 15న కొడకండ్ల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు. కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగతా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు బహిరంగంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఇంత ఘోరమైన మోసం చేసినా ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా అన్యాయం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు .కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణమాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అందులో భాగంగా సోమవారం ఆయామండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల ఎంఆర్వో కార్యాలయాల ముట్టడి నిర్వహించామన్నారు. ఇదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదమరిచి నిద్రపోతే ఖబర్దార్ రేవంత్ రెడ్డి త్వరలో జరగబోయే స్థానిక ఎలక్షన్లో తమ సత్తాను చాటుతామని తీవ్రంగా హెచ్చరించారు.ఈనెల 20న రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల ముందు పెన్షన్ దారుల మహాధర్నా చేపడతామని , అక్టోబర్ 11 న హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నాయకులు వల్లపు వెంకటేశ్వర్లు, ఎడమ రామకృష్ణ, ఎస్.కె. మౌలాబి, చంద్రకళ, పులుగుజ్జ కవిత, రజిత,కోల రజిత,ఎడమ సాయి, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ రైతులకు న్యాయం చేయాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం



సంగారెడ్డి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలం రైతులకు న్యాయం చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేశారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు సోమవారం రైతులు వినతి పత్రం సమర్పించారు. అలియాబాద్ , మారేపల్లి, గిర్మాపూర్, రాంపూర్ తండా గ్రామాల్లో పేద రైతుల భూములు కోల్పోతున్నారని వారికి న్యాయం చేయాలని వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతుల పట్ల గవర్నమెంట్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా వారికి మేలు చేసే విధంగా చూడాలని ఎంపీ రఘునందన్ రావు తెలియజేశారు. ఆర్ .ఆర్. ఆర్ ఆర్. ఈ యొక్క ట్రిబుల్ ఆర్ సమస్యను తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ తక్షణమే పరిష్కారం చేసి ఆ యొక్క రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. లేనిపోని సమస్యలు తీసుకొచ్చి అందరికీ ఇచ్చినటువంటి విధంగా వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ ఒకటే రకంగా ఉంటారు కాబట్టి ప్రజలకు ఒకరకమైన మేలు చేయాలని రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు. ఇదివరకు పోయినాడు ఆంటీ ట్రిబుల్ ఆర్ రోడ్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్ని విధాల వసతులు కల్పిస్తూ అందరికీ అన్ని విధాల సౌకర్యాలు కల్పించారని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు మీరు కూడా అందరూ అన్ని విధాల ప్రసాదు కల్పించి రోడ్డుకు పర్మిషన్ తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈస్ట్ ఒకరకంగా వేస్ట్ ఒక రకంగా దక్షిణం ఒకరకంగా తూర్పు ఒక రకంగా ఉండరాదని ఆయన తెలియజేశారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి వచ్చే ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో



పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్,జగిత్యాల,మెట్ పల్లి, ఆర్డీఓలు మధుసూధన్, శ్రీనివాస్, , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- ఆసరా పింఛన్లను ముఖ్యమంత్రి పెంచే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి**
**- పింఛన్లను పెంచే వరకు శాంతియుత పోరాటం చేస్తాం**
**- ర్యాలీగా తరలివచ్చి పింఛన్లు పెంచాలంటూ తాహసిల్దార్ కు వినతి పత్రం**
**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ**

ఆత్మకూర్: సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు, ఆసరా పింఛన్లు పెంచుతామంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి , ఆసర పింఛన్దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయం తరలి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6 వేల పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4 వేల పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని





హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందిని మర్చిపోయారన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీల్లో ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా ఉందని దుయ్యబట్టారు. మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు , ఆసరా పెన్షన్ తీసుకునే వందల మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామ్నారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారన్నారు. ఒకవేళ పింఛన్లు పెంచకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఒక్క ఓటు కూడా వేయరన్నారు.ఇప్పటికైన ముఖ్యమంత్రి 45 లక్షల మంది వికలాంగులకు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ అర్షం చిరంజీవి మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ ఆసరా పింఛన్దారులు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో హిందీ దివాస్

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 జూలపల్లి

ఈరోజు మై భారత్ పెద్దపల్లి మరియు శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 పురస్కరించుకొని హిందీ దివస్ కార్యక్రమం స్థానిక జూలపల్లి మండల్ మోడల్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్ వి సరిత గారు మాట్లాడుతూ హిందీ దివస్ అనేది భారతదేశంలో హిందీ భాషను జరుపుకునేందుకు సెప్టెంబర్ 14న జరుపుకునే ఒక జాతీయ దినోత్సవం. 1949లో, భారత రాజ్యాంగ సభ దేవనాగరి లిపిలో హిందీని యూనియన్ అధికారిక భాషగా స్వీకరించింది, ఈ రోజు ఆ చారిత్రాత్మక నిర్ణయాన్ని గుర్తుచేసుకుంటుంది. ఈ రోజున హిందీ భాష యొక్క



ప్రాముఖ్యతను మరియు భారతీయ సంస్కృతిలో దాని స్థానాన్ని ప్రోత్సహించడం మరియు గౌరవించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల హిందీ లెక్చరర్ తిరుపతి గారు మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి మొదటి బహుమతి ద్వితీయ



బహుమతి తృతీయ బహుమతులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుమార్ సార్ తిరుపతి సార్ సునీత మేడం శ్రీలత మేడం తదితరులు యూత్ కార్యదర్శి సిద్ధార్థ రాహుల్ అనుదీప్ యూత్ సభ్యులు లక్ష్మణ్ రాకేష్ నితిన్ యువకులు పాల్గొన్నారు.

## నాచుపల్లి పద్మనాయక వెలమ సంక్షేమ మండలికి కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

కొడిమ్యాల, సెప్టెంబర్ 14: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి సభ్యుల సమావేశం ఆదివారం జరుగింది. ఈ సమావేశంలో మండలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో సురభి ప్రభాకర్ రావు అధ్యక్షుడిగా, కలకుంట్ల సుగుణాకర్ రావు ఉపాధ్యక్షుడిగా, గంఢ్ర ప్రమోద్ రావు ప్రధాన కార్యదర్శిగా, గంఢ్ర నర్సింగరావు కార్యదర్శిగా, సురభి వేణు రావు కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యులుగా రాసమడుగు లక్ష్మణ్ రావు,



తాల్లపెల్లి వెంకట్రావు, రాసమడుగు సుమన్ రావు, బోయినపెల్లి సాగర్ రావు, పైడిపెల్లి తిరుపతి రావు తదితరులు ఎన్నీకయ్యారు.సమావేశంలో రాబోయే రోజుల్లో మండలి అభివృద్ధి కోసం చేపట్టవలసిన కార్యక్రమాలపై సభ్యులు విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురభి ప్రభాకర్ రావు మాట్లాడుతూ, “సంఘ భవనం నిర్మాణం కోసం ఇప్పటికే స్థలం కొనుగోలు చేశాం. త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణ తీసుకుంటాం. అలాగే మండలి అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తాను” అని చెప్పారు.కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కొడిమ్యాల కేడీసీసీ చైర్మన్ మెన్నెని రాజా నర్సింగరావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న నమాజ్ చెరువు

**-పులకరించి పోతున్న రైతన్నలు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నమాజ్ చెరువులోకి నీరు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ వారి యొక్క ఉనికి ప్రశ్నార్థకంగా మారుతున్న సందర్భంలో, నమాజ్ చెరువుకు నీటిని తీసుకువెళ్లాలని రైతులు సంకల్పించి మొక్కవోని దీక్షతో ముందుకు నడిచి ప్రజా ప్రతినిధుల సైతం రైతుల పక్షాన నిలబడేలా చేసి చెరువులోకి నీరు వచ్చేలా కృషి చేయడంతో ఈరోజు నమాజ్ చెరువు మత్తడి దూకడం జరిగింది. మూడు సంవత్సరాలుగా చెరువు నిండక రైతులు, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురైన రైతులు మత్తడి దుంకడంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎగదండి మహేష్, ఎల్లరెడ్డి,సురేందర్ రెడ్డి, పోచిరెడ్డి, పరుశరాములు, మల్లేశం, కృష్ణ, నర్సింలు, శ్రీను తదితరులు ఉన్నారు.

# పెన్షన్ పెంపు పై తాహ సిల్దార్ కార్యాలయం ముట్టడి

-రెండు గంటల పాటు రోడ్డుపై పెన్షన్ దారుల ధర్నా

-తాహ సిల్దార్ మాలతి కి విన్నపత్రం

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట. సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)





రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం చిన్న శంకరంపేట మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తాహ సిల్దార్ కార్యాలయాన్ని సోమవారం దివ్యాంగులు, వృద్యాప, వితంతు,బీడీ, చేనేత కార్మికులు ముట్టడించారు. రెండు గంటలపాటుకార్యాలయంవద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, వికలాంగుల అనుబంధ సంఘాలు, పెద్ద ఎత్తున చేరుకొన్నారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచుతామని చెప్పినప్పటికీ 20 నెలలు గడిచినప్పటికీ పెన్షన్లు పెంచకపోవడంతో పాటు, కొత్త పెన్షన్లు ఇవ్వకుండా ద్వంద వైఖరి నిర్లక్ష్యం వయిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మురళి మాదిగ మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ ను రూ. 6000 పెంచాలని, వృద్ధులు వితంతులు ఉంటది మహిళలు చేనేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాలని, కండరాల క్షణిత కలిగిన వారికి రూ. 15000 ఇవ్వాలని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డి గోపాల్, దత్తు పటేల్, జగ్గారి నరసింహులు, నిద్రపోయిన విటల్, చిప్ప కృష్ణ,మఠం రాజు, ,ర్యాల రమేష్, తోపాటు నాయకులు పాల్గొన్నారు. అనంతరం తాహ సిల్దార్ కు వినతిపత్రం అందించారు.

# చలో ఇల్లెందు విజయవంతం

-బివైఎస్ఎస్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులుగా మద్దిశెట్టి నియామకం

సత్తుపల్లి, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం గ్రామంలోని ఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు భారతీయ యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో 5,000 మందితో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జాతీయ అధ్యక్షులు భరణి బాలకృష్ణన్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రోషన్ గుప్తా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ స్టేట్ ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా అడ్వకేట్ డా. సౌరవ్ దాస్, నేషనల్ జనరల్ సెక్రటరీ, నేషనల్ సెక్రటరీ చావ్ల, ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సౌత్ ఇండియా లీగల్ అడ్వైసర్ ప్రశాంత్ గడిపే, వీరితో పాటు నాలీ మధుసూదన్ యాదవ్, పలగాని శ్రీనివాసరావు గౌడ్, గూడూరు లక్ష్మి నారాయణ, ఎండి రంజాన్ అలీ, రాజులపాటి ఐలయ్య, లక్నో, వెస్ట్ బెంగాల్, న్యూ ఢిల్లీ నుండి బివైఎస్ఎస్ తరపున పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 5,000 మంది యువతి యువకులు పాల్గొని సభను విజయవంతం చేశారు. జాతీయ అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షుల ఆదేశాల మేరకు భారతీయ యువ సేవ సంఘ్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులుగా మద్దిశెట్టి సామేలు ని నియమిస్తూ నేషనల్ జనరల్ సెక్రటరీ నియామక పత్రాన్ని అందజేశారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

వేంసూరు, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)





వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీ వారు కందుకూరు, భరణిపాడు గ్రామ రైతులకు సుమారు 3,000 ఎకరాలు రైతులకు 2782 నెంబర్ గల వరి విత్తనాలు అందించటం వల్ల ఆ విత్తనాలు తో వరి వేసిన రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్ట పోయిన విషయం తెలుసుకున్న అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత,టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం ఉదయం కందుకూరు, భరణిపాడు రైతుల పొలాలకు వెళ్లి వరి పంటలను నేరుగా రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో అధికారులతో కలిసి సమావేశం లో పాల్గొన్నారు. అనంతరం భరణిపాడు గ్రామం లో రైతులతో కలిసి అధికారులతో సమావేశం అయ్యారు. నకిలీ విత్తనాలు, నష్ట పోయిన రైతుల వివరాలు, పంట పొలాలు గురించి పూర్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారుల నుండి పూర్తి వివరాలు సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు అన్ని విధాలా నష్ట పరిహారం అందె విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలిపారు. నకిలీ విత్తనాలు తయారు చేసిన కంపెనీ లపై అమ్మిన వారి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి విచారణ చేసి తగిన నివేదిక ను వెంటనే ప్రభుత్వం కు అందించాలి అని ఆదేశించారు. నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు ధైర్యం చెప్పి, రైతులకు అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎస్సై, ఏవో, ఏఈవో సెక్రటరీ, ప్రభుత్వ అధికారులు, రైతు సోదరులు, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, ఫజుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, నాని, కందుకూరు, భరణిపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంపు పై తల్లాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

-హామీ ఏమైంది రేవంత్ రెడ్డి సార్..

తల్లాడ , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15




మాపై ప్రభుత్వానికి ఎందుకు కక్ష పెన్షన్ పెంపు పై ఎందుకు నిర్లక్ష్యం 6 వేల పెన్షన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వంపై వికలాంగుల సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వికలాంగులు, వితంతువులు, వృద్ధులు వెంటనే ఆసరా పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది ఇందులో వికలాంగులు ,వృద్ధులు , వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి సురేష్ పిలుపుపై వికలాంగులు పెన్షన్ దారులు ధర్నా నిర్వహించారు ప్రభుత్వం హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న పెన్షన్ పెంచకుండా మోసం చేస్తున్నారని పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షన్ల పెంపకం పై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాట్లాడారు పెన్షనర్లతో పాటు వి. హెచ్. పి .ఎస్ మరియు ఎం ఆర్ .పి. ఎస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ధర్నాలో పాల్గొన్నారు పెన్షన్ దారులను నమ్మించి మోసం చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని మాట్లాడారు. అనంతరం మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందించారు దీనిపై తహసిల్దార్ స్పందించి ఉన్నత అధికారులకు విషయం తెలియపరుస్తానని వారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని మాట్లాడారు.

## పలు గ్రామాలలో విద్యార్థులకు మోడీ కానుకగా సైకిళ్ల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15



సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు మండలంలోని గోరంటాల గ్రామంలో 13,సముద్రాలింగాపూర్ 21 విద్యార్థిని విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గోరంటాల ప్రధాన ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు జ్యోతి సముద్రా లింగాపూర్ ప్రధానోపాధ్యాయులు రామారావు ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ బిజెపి నాయకులు ఓబిసి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మోహన్ ఎలేందర్ మహేష్ స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ రవీందర్ ప్రసాద్ మహేష్ యాదవ్ రాజిరెడ్డి రాజు సత్యం చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి పుల్యా నాయక్ దేవ గౌడ్ సంజీవ్ రాకేష్ శ్రీనివాస్ దేవేందర్ నాయక్ రాజు ప్రసాద్ రమేష్ దుబాయ్ శీను భరత్ స్వామి వెంకట్ గోవర్ధన్ శ్రీకాంత్ సాయి కిరణ్ గౌడ్ ప్రశాంత్ ప్రసాద్ రాకేష్ ప్రమోద్ ప్రశాంత్ గౌడ్ శ్రీశైలం రవి సాయి కిరణ్ రెడ్డి అరుణ్ సాయి సురేష్ గౌడ్ నవీన్ గౌడ్ ప్రసాద్ తోపాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల విజయానికి అభినందనలు ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయ్



కోదాడ : సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక )

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థినులు క్రీడల విభాగంలో ప్రతిభ కనబరిచారు.ఇటీవల కోదాడ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన అర్బన్ కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభతో సీనియర్స్ కబడ్డీ విభాగంలో ఎస్. పవిత్ర, ఏ. స్నేహలత బృందం రెండవ స్థానం సాధించింది. జూనియర్స్ కబడ్డీ విభాగంలో కూడా కోదాడ అర్బన్ తరపున పాల్గొన్న విద్యార్థినులు రెండవ స్థానం పొందారు.అలాగే, తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన సబ్ జూనియర్స్ గర్ల్స్ కబడ్డీ పోటీలలో పాఠశాల విద్యార్థినులు రన్నర్స్ కప్ సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారు.ఇంకా, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 'కేలో ఇండియా పోటీలలో పాఠశాల విద్యార్థినులు వర్షిత మరియు అలేఖ్యలు మెడల్స్ సాధించి క్రీడా రంగంలో తమ ప్రతిభ ను చాటారు.ఈ విజయాలకు ఫిజికల్ డైరెక్టర్ జి. నీరజ మేడం కృషి విశేషమని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొంటూ, విద్యార్థులను అభినందించారు .

## మందమర్రి యాపల్ ప్రాంతంలో ప్రమాదకరంగా మారిన తవ్వక గుంటలు



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణ యాపల్ ప్రాంతంలోని కేకే-2 సంత వద్ద కొంతకాలం క్రితం టవర్ నిర్మాణం కోసం తవ్విన గుంటలు ఇప్పుడు స్థానికులకు భయాందోళనలకు గురి చేస్తున్నాయి.సుమారు 4 గుంటలు తవ్వగా, ఒక్కొక్కటి 12 పిట్లకు పైగా లోతు కలిగి ఉన్నాయి. టవర్ నిర్మాణం రద్దయిన తర్వాత గుంటలు అలాగే వదిలేయడంతో, అక్కడ చిన్నపిల్లలు ఆటలాడుతూ ప్రాణాపాయ పరిస్థితులకు గురవుతున్నారు. ఇప్పటికే ఆ గుంటల్లో కుక్కలు, పందులు పడి చనిపోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.ఈ ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, స్థానికులు అధికారులను వెంటనే స్పందించి ఆ గుంటలను పూడ్చివేయాలని కోరుతున్నారు. లేకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో నివాసం ఉంటు కూలి పనుల కోసం చత్తీస్ గడ్ రాష్ట్రం నుండి వచ్చిన, సుకులాల్ యాదవ్ (31) సంవత్సరాలు అనే కూలీ ప్రమాదవశాత్తు, విద్యుత్ షాక్ కు గురై మరణించాడు, చత్తీస్ గడ్ కు చెందిన సుకులాల్ యాదవ్, గత 4 సంవత్సరాలుగా మందమర్రిలో మేస్త్రిగా పనిచేసుకుంటూ, జీవనం.సాగిస్తున్నారు.ఉదయం 8.00 గంటల సమయంలో సుకులాల్ యాదవ్ పనికి వెళ్లడానికి సిద్ధమవుతూ భోజనం చేస్తున్నారు. అయితే అన్నం వేడిగా ఉండడంతో దానిని చల్లార్చుకోవడానికి కూలర్ ఆన్ చేద్దామని ప్రయత్నించారు. ఆ సమయంలో కూలర్ స్విచ్ ఆన్ చేయగానే, అతనికి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై అతని సమీపంలో గల ప్రథమ చికిత్స కేంద్రానికి వెంటనే తరలించారు.అయితే సుకులాల్ యాదవ్ సోదరుడు అంతకుముందే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు.అంబులెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని సిపిర్ (కార్డియో ఫల్మానరి రీససిటేషన్) చేసినప్పటికీ సుకులాల్ యాదవ్ అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు,

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై మల్లేష్




కోదాడ : సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

జిల్లాఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని శ్రీ విద్యా ఐఐటి,మరియు మెడికల్ అకాడమీలో విద్యార్థిని విద్యార్థులకు షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 గల నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. టీ సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు.

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని తెలిపారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు షీ టీం బృందం పాల్గొన్నారు.

# సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీడీవో రాజేందర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎంపీడీవో రాజేందర్ వారి కార్యాలయంలో తోటి మిత్రుడైన సోమిరెడ్డి గతంలో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ప్రస్తుతం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబ,ఆర్థిక కారణాల వల్ల తేదీ 12, 09, 2025 రోజున సాయంత్రం దాదాపు ఆరు గంటల సమయంలో నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలో రైలు కింద పడి సూసైడ్ చేసుకోవడం జరిగింది కీర్తిశేషులు ఏలేటి సోమిరెడ్డి చిత్రపటానికి జిల్లా లోని అన్ని మండల ఎంపీడీవో కార్యాలయలలో ఎంపీడీవో తోపాటు ఆఫీస్ సిబ్బంది కలిసి పూలమాలలు వేసి మౌనం పాటించి సంతాపం తెలిపారు.

# అంగన్వాడీలకు పోషణ్ భీ..పడాయిబీపై శిక్షణ

ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బాసర, లోకేశ్వరం, ముధోల్, తానుర్ అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సీడిపివో సరోజిని పోషణ్ భీ..పడాయిబీ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. పోషణ్ భీ పడాయ్ భీ అనేది పిల్లలకు సమగ్రమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకు విద్యను అందించాలన్నారు. పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని తెలియజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసర, లోకేశ్వరం, ముధోల్, తానుర్ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్సకి రావలసిన వేతనం ఇప్పించిన కార్మిక నాయకుడు రవి

–బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15:



మేడ్చల్ మౌలాలి పరిశ్రమల పరిధిలో పనిచేస్తున్న ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీకి చెందిన సెక్యూరిటీ గార్డ్సకు రావలసిన వేతనాన్ని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కృషితో అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ సంస్థలో సెక్యూరిటీ గార్డులుగా సేవలందించిన ముత్తుల, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్ అనే ఐదుగురు కార్మికులు కొన్ని అనివార్య కారణాల వల్ల డ్యూటీ మానేయగా, వీరికి గత సంవత్సరం (2024) కి గాను మొత్తం ఒక్క లక్ష ఇరవై వేల రూపాయలు వేతనం రావలసి ఉంది. కానీ కాంట్రాక్ట్ నిర్వాహకులు భీమ్ సింగ్, శ్రీ యాదవ్ లు వేతనం ఇవ్వకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారు. తమ సమస్యకు పరిష్కారం దొరకక కార్మికులు సహచరుల సూచన మేరకు బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని సంప్రదించారు. వెంటనే స్పందించిన రవి, ఆ సంస్థ మేనేజ్‌మెంట్‌తో నేరుగా మాట్లాడి, కార్మికులకు రావలసిన వేతనం చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకున్నారు. వేతనం అందుకున్న సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ, “మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు” తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు తగవు

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్

ఆత్మకూర్: సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ కు అసత్య ఆరోపణలు తగవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ హితవు పలికారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పరకాల సొసైటీ చైర్మన్ ల పైన కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలో పాల్పడుతోందా ఆరోపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సొసైటీకి చెందిన ఇనుప సామాను తరలిస్తుంటే పట్టుకొని కేసు నమోదు చేశారని వాటి పైన విచారణ చేసి సొసైటీ అధికారులు చర్యలు తీసుకున్నారని, దానికి కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే రేవూరి కి సంబంధం ఏంటని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సొసైటీల బలోపేతానికి సొసైటీలకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట సొసైటీ నిర్వహణ బాగుందని ఎమ్మెల్యే స్వయంగా మెచ్చుకున్నారని పెద్దాపూర్ సొసైటీలో చైర్మన్ గన్ని బ్యాగులు అమ్ముకున్న వారి పైన చర్యలు తీసుకున్నామని ప్రశ్నించారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ పైన అసత్య ఆరోపణలు చేయడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, ఆత్మకూరు మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి ( నెంబర్ )మాజీ సర్పంచులు కంచరవి నాగెల్లి సామ్యూల్ జిల్లా వెంకటరమణారెడ్డి, రేవూరి జైపాల్ రెడ్డి బూర రాజేందర్ కాడబోయిన రమేష్ మైనార్టీ నాయకులు ఎండి ఖా జా, కోలా రమేష్ మిర్యాల కుమార్ ,ఎర్ర శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ భూ సేకరణ నిలిపివేయాలని వినతి హరీష్ రావు

సంగారెడ్డి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలంలో భూసేకరణ అవినీతిమయంగా మారిందని హరీష్ రావు తెలిపారు. కొండాపూర్ మండలంలో . ప్రాజెక్టు కింద భూసేకరణను నిలిపివేయాలని కోరుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులు మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఆర్ ఆర్ ఆర్ కింద తమ భూములు తీసుకుంటే ఉపాధి కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి అసైన్మెంట్ మార్చేలా చూడాలని వారు కోరారు. ఇలాంటి భూ సమస్య తగాదాలకు ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో ఉన్నాయని ఇలాంటి వాటిని పట్టించుకోకుండా రైతులకు నేరుగా భూమి పోయినటువంటి రైతులకు నేరుగా వారి యొక్క ఆర్థిక సాయాన్ని వేయాలని



హరీష్ రావు డిమాండ్ చేశారు. అసైన్మెంట్ ల్యాండ్ ను మార్చాలని చూస్తున్నారని అలాంటప్పుడు ఊరుకునే పరిస్థితి లేదని ఎట్టి పరిస్థితుల్లోనూ మేము ఊరుకునే పరిస్థితికి రాబోమని ఆయన తెలిపారు. ప్రతి మండలంలోనూ ఆర్ఆర్వో. భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రూపాయలు ఇస్తున్నారు మాకు కూడా అలాంటివి అని ఇవ్వాలని వారు తెలియజేశారు. ఒకరికి ఒకరకంగా ఒకరికి ఒకరకంగా ఇవ్వడం సరికాదని వారు తెలియజేశారు. ఇలాంటి అప్పుడు హరీష్ రావు మాట్లాడుతూ సరైన పద్ధతిలో గవర్నమెంట్ ప్రజలను కాపాడుకునే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఆర్ ఆర్, మరియు ట్రిబుల్ ఆర్ నడుస్తున్నటువంటి పనుల్లో మనుషులకు ఎటువంటి విభేదాలు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. ప్రతి మనిషికి భూమికి పోయినవారికి బాధాకరంగా ఉంటుంది కాబట్టి వారి యొక్క బాధలను కూడా తీర్చే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కలిసి తమ భూములను తీసుకున్నటువంటి ప్రభుత్వానికి తగిన మూలం చెల్లించాలని తెలియజేశారు.

# నైపుణ్య విద్య కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

-పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

-కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ : సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి మాట్లాడుతూ. విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠ్యాంశాల బోధనలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) విద్య అనుసంధానం చేయాలి నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతికత డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమని తెలిపారు. సాంకేతికత నైపుణ్యమైన విద్య కోసం డిఎంఎఫ్టి(డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (ట్రస్ట్) నిధుల ద్వారా పాఠశాలలో



ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్ బేసిక్ లెర్నింగ్ కోసం మాస్టర్ ట్రైనీస్ ద్వారా హ్యాండ్ బుక్ ను అందించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో సాంకేతికత విద్యాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషికి కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.



ఉపాధ్యాయుల సమిష్టి కృషి తో పాఠశాల విద్య అభివృద్ధి కోసం మరింతగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్అలీ, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

-చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం సి హెచ్ లోని ఔట్ పేషెంట్ బ్లాక్ లు, ఆపరేషన్ థియేటర్ లు, గర్భిణి స్పెషల్ వార్డులు, చిన్న పిల్లల వార్డులను, ల్యాబ్, మందుల పంపిణీ కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ



మరింత మెరుగ్గా ఉండాలని, ఔట్ పేషెంట్ సేవల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో 136 ప్రసవాలు జరిగాయని



తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, టీకాలు సకాలంలో వేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొర్విచెల్మ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15,తెలంగాణ పత్రిక:

దండేపల్లి మండలం లోని కొర్విచెల్మ గ్రామంలో సోమవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో 70 మందికి స్క్రీనింగ్ చేశామని అందులోనుండి 40 మందిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో






తీసుకెళ్ళి ఎక్స్ రే మరియు మరో 30 మందికి తెమడ పరీక్షలు అలాగే 30 మందికి ఓపీ లో సాధారణ మరియు బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ , దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ శాంతి కుమారి , ఎంఎల్ హెచ్ పి డాక్టర్ దివిజశ్రీ మరియు ఆశావర్కర్స్ కవిత, పద్మ , జి.కవిత తదితరులు పాల్గొన్నారు.

# చేపలసంచార వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-మహిళలు అవకాశాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )





ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పంపిణీ చేసిన చేపల సంచార వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చన కు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనాన్ని 60% సబ్సిడీతోఅందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా చేపల విక్రయ వాహనాన్ని అందించడం జరిగిందన్నారు.చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని, నాణ్యమైన చేపలు లబ్ధిదారులకు అందిస్తూ బాగా వ్యాపారం చేయాలని, మంచి లాభాలు సంపాదించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాలిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డిది ప్రభుత్వ హత్యే

**-సోమిరెడ్డికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి.**
**-వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని.**
**-ఈ పంచాయతీ ఆపరేటర్ మామునూరు నవీన్ డిమాండ్.**

నర్సంపేట సెప్టెంబర్ 15 తెలంగాణపత్రిక






సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డి గత రెండు మాసాలుగా వేతనాలు రాక, ఆర్థిక పరిస్థితులు భారమై మరణమే శరణ్యంగా భావించి 12.09.2025 రోజున 4.30 గంటలకు నల్గొండ జిల్లా నుండి వెళ్లే జన్మభూమి ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని ఈ పంచాయతీ ఆపరేటర్లకు సకాలంలో జీతాలు చెల్లించకనే బల్వన్ మరణానికి పాల్పడినట్లు రాష్ట్ర బాధ్యులు తెలిపారని. ఈ పంచే టాబ్లెట్ నవీన్ అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏలేటి సోమిరెడ్డి కుటుంబానికి నష్టపరిహారం, 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ లకు కనీస ప్రభుత్వ సౌకర్యాలను కల్పించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి , మండల పంచాయతీ అధికారి ఎం శ్రీధర్ గౌడ్ ,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ మామునూరు నవీన్, మాచర్ల బాబు, సతీష్, మండల ప్రజా పరిషత్ దుగ్గొండి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలంటీర్ల నియామకం

**-త్వరలో మధ్యాహ్న భోజనం..**
**-ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్.**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల అనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందుకు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ,యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారంనలుగురు వాలంటీర్లను నియమించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్,కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్,ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్,ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,ఎన్.ఆర్.ఐ.కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ట్రస్టు ద్వారా సేవలందించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించనునట్లు తెలిపారు. త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ,హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గత నెలలో 210,ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు.త్వరలో సిటీ స్కానింగ్,ఎం.ఆర్.ఐ.స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్ కు వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్,మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్,శిలారపు పర్వతాలు యాదవ్,కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలి

**- నాయకపోడ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):






లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ నాయక్పోడ్ మండల సంఘ సభ్యులు సోమవారం ఎమ్మార్వో భోజన్నకు వినతిపత్రం అందజేస్తారు. ముందుగా నూతనంగా లోకేశ్వరం మండల తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఎం. భోజన్నను నాయక్పోడ్ సంఘ మండల అధ్యక్షుడు వట్టోలి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లంబాడాలు మహారాష్ట్ర నుండి వలస వచ్చి నాయక్పోడ్లు గా గుర్తింపు పత్రాలు పొందుతున్నారని, నిజానికి 1976లో అప్పటి రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం వెనుకబడిన వారు అనే నెపం తీసుకొచ్చి కేవలం తాత్కాలికంగా విద్యాపరంగా డిఎస్టీలుగా అవకాశం ఇస్తే అదే అదును చూసి ఎస్టీలుగా చలామణి అవుతూ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులకు అందాల్సిన అభివృద్ధి ఫలాలను, రిజర్వేషన్లు అన్నిటిని లంబాడావారే అనుభవిస్తూ నిజమైన ఆదివాసి బిడ్డలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. లంబాడాలను ఎస్టీల జాబితా నుంచి తొలగించకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివాసీల ప్రతాపం ఏంటో చూపెడతామని హెచ్చరించారు. అదేవిధంగా మండలంలో ఎస్టీల పేరుతో కుల ధ్రువీకరణ పత్రాలు పొందే వారు ఎవరైనా సంఘ అధ్యక్షుల సంతకం లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయొద్దని ఎమ్మార్వోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ సంఘ మండల గౌరవ అధ్యక్షులు గంజాల గంగాధర్, నీలగిరి గంగాధర్,మెట్టు నరేష్, గోనేటి జగదీష్, అల్లోళ్ల పెద్ద సాయిలు, చిన్న సాయిలు, అన్నారం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# యాత్రదానం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక



నిరుపేదలు, అనాధలు, నిరాశ్రయుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన యాత్రదానం కార్యక్రమ పోస్టర్‌ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు.పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ - ఆర్థిక స్తోమతలేని అనాధలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లేందుకు దాతలు ముందుకు వస్తే, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గంలోని అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు చెందిన వారికి తన సొంత నిధులతో యాత్రలు నిర్వహించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వివరాలు త్వరలోనే అధికారులకు అందజేస్తానని తెలిపారు. అలాగే ఇలాంటి బృహత్తర కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం 13 వ బ్లాక్ నూతన కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సురేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం సభ్యులతో కలిసి ఆయన, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లను నిజాంపేట్ బిఆర్ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సురేష్ ముదిరాజ్, మరియు కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఐకమత్యంతో ఒకతాటిపై పనిచేసినప్పుడే కాలనీ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శేఖర్, జనరల్ సెక్రటరీ కాంతారెడ్డి, ట్రెజరర్ సందీప్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రావుఫ్, సభ్యులు రమేష్, మొహమ్మద్ యూనిస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ు

# ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయుట గురించి తహసిల్దార్ కు వినతి

తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 15 / అడవిదేవులపల్లి :



అడవిదేవులపల్లి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ప్రభుత్వ భూములైన సర్వేనెంబర్ 193 మరియు 237 లో చాలామంది రైతులు సాగు చేసుకుంటూ కబ్జాలో ఉన్నారని అట్టి భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని తహసిల్దార్ రాగ్యనాయక్ కు సోమవారం నాడు వినతిపత్రం అందించారు వినతి పత్రం అందించిన వారిలో నక్క వెంకటేశ్వర్లు,కూరాకుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

# గంట చక్రపాణి కి వెలిచాల పరామర్శ..



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15:

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి సోదరుడు ఘంటా అశోక్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, సోమవారం కరీంనగర్ విద్యారణ్యపురిలో వారి నివాసానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘంటా అశోక్ సత్యనారాయణ చిత్రపటం వద్ద రాజేందర్రావు నివాళులర్పించారు. అనంతరం ఘంటా చక్రపాణి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ సత్యనారాయణ మృతిపై గంట చక్రపాణినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్ర రావు వెంట మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15,తెలంగాణ పత్రిక:

లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఈరోజు జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది 1949 వ సెప్టెంబర్ 14న హిందీని అధికార భాష మన రాజ్యాంగంలో ఆమోదింపబడిన తేదీ కాబట్టి ఆ రోజున దేశవ్యాప్తంగా హిందీ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడం అశ్విని గారు పాల్గొని హిందీ భాష గురించి దాని గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు అనంతరం హిందీ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది తర్వాత విద్యార్థులు హిందీ పాటలతో డ్యాన్స్ చేసి అలరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద రెడ్డి గారు కోఆర్డినేటర్ నాగరాజు సార్ గారు అకాడమిక్ డీన్ సుధీర్ గారు ప్రైమరీ కోఆర్డినేటర్ రోజా రాణి గారు ప్రైమరీ ఇన్చార్జి శైలజ గారు ప్రీ ప్రైమరీ ఇన్చార్జి అశ్విని గారు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ గారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలందరూ పాల్గొన్నారు ఇంత ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్ గారు డైరెక్టర్ శ్రీవిద్య గారు ఎంతగానో అభినందించారు.

## రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మునగాల – ప్రతినిధి, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక)

ట్రాన్స్పోర్ట్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి రవాణ రంగంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నా వారి సమస్యలను పరిష్కరించాలని ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( AIR TWF) సిఐటియు అనుబంధ సంఘం మండల ప్రథమ మహాసభల సందర్భంగా ఏఐఆర్ టి డబ్ల్యు ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సుల వలన స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల ఉపాధి కోల్పోయారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. వారు ప్రభుత్వాలను కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు బచ్చల కూర స్వరాజ్యం, ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ జిల్లా కోశాధికారి జె కిషోర్ కమిటీ సభ్యులు జీ వెంకటేశ్వర్లు జి శ్రీను, జబ్బారు పాల్గొన్నారు అనంతరం ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా సుంకరి అంజయ్య, అధ్యక్షులుగా జె కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, విజయ్ కుమార్, ఎన్ గోపి, కార్యదర్శిగా జే నరేష్, సహాయం కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పి ప్రసాద్, కోశాధికారి కె ఈదయ్య, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా సెప్టెంబర్ 15 తెలంగాణపత్రిక

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యు ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో సత్తా చాటిన తిమ్మాపూర్ మండల క్రీడాకారులు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 కరీంనగర్

ఈరోజు కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ 17 సంవత్సరాలు విభాగంలో రేకుర్తిలో కదా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో జరిగినటువంటి టోర్నమెంట్లో తిమ్మాపూర్ మండలం క్రీడాకారులు తమ సత్తా చాటి అందరిని అబ్బురపరిచారు జిల్లా మొదటి స్థానంలో గెలిచారు విజయం సాధించిన క్రీడాకారుల్ని పలువు అభినందించారు మండల సెక్రెటరీ పిడి బన్సీలాల్ మరియు మండల పీడీలు శ్రీనివాసరావు శ్రీ లక్ష్మి దివ్య శివరామకృష్ణ సందీప్ పాల్గొన్నారు

# పేదప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కొడకండ్ల సెప్టెంబర్ 15( తెలంగాణ పత్రిక):

పేదప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి అన్నారు. కొడకండ్ల మండలంలోని రైతువేదికలో సోమవారం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్దిదారులకు 41,04,756/- లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అందజేశారు.అనంతరం 21మంది అనారోగ్యంతో బాధపడి చికిత్స పొందిన లబ్దిదారులకు 10,62,500/- లక్షల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ



ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని, పేదల ఇండ్లలో జరిగే పెళ్లిళ్లలో ఈ పథకాలు భరోసా కలిగిస్తున్నాయని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక అండగా నిలుస్తోందని, ఈ సాయంతో ఎన్నో కుటుంబాలు తిరిగి నిలబడ్డాయని పేర్కొన్నారు. ప్రతీ అర్హుడి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాను. పేద ప్రజల సమస్యలను నా స్వంత సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా శ్రమిస్తానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యేకు ,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, తహసీల్దార్ కోల చంద్రమోహన్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు పసునూరి మధుసూదన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ, డైరెక్టర్లు వలభోజు రమేష్, బత్తుల వెంకన్న,స్థానిక నాయకులు ఐతరాజు, యాకేష్ యాదవ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలి

మునగాల – ప్రతినిధి, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక)

వికలాంగులకు, వృద్ధులకు చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి 6000, వృద్ధులకు చేయూత పెన్షన్ దారులకు రు.2000 నుండి 4000 ఇస్తామన్న హామీన్న మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు మునగాల తహశీల్దార్ సరితకు వినతిపత్రం అందించారు. తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్.ఆధ్వర్యంలో ముట్టడించడంజరిగింది. ఈసందర్భంగా విహెచ్పిఎస్



జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వృద్దులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లను పెంచి, కాండరాల క్షీనత గలవారికి రు.15000 పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నిరసన ధర్నాకార్యక్రమాలు నిర్వహించి సెక్రటేరిట్ ముట్టడిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు, కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ,లక్ష్మి, మల్లేశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ, రఘునాథం,లంజపల్లి వెంకయ్య, అక్కమ్మ, సుజాత, లంజపల్లి వెంకయ్య,కందుల వెంకటమ్మ, కీత సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల పై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు?

–పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రిమోస్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బిక్షాటన

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15:

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిరక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వం లో చలనం లేకపోవడం సిగ్గు చేటని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి అనంతరం భిక్షాటన చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని,సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు బకాయిలు 8వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని,ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల





యాజమాన్యాలు,సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని కానీ ఇప్పటికీ ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు సైతం సెప్టెంబర్ 15నుండి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని ఇంజినీరింగ్ కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న టోకెన్లు మంజూరు అయిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పై భారం తగ్గుతుందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని మచ్చ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, రాహుల్, యశ్వంత్, రాకేష్, రాజేష్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే విత్తనాల సేకరణ ద్వారా పర్యావరణం పై అవగాహన పెరుగుతుంది

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 17( తెలంగాణ పత్రిక)

విద్యార్థి దశ నుండే విత్తనాల సేకరణ కార్యక్రమం ద్వారా పర్యావరణంపై అవగాహన పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్) విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకై చేపట్టిన సీడ్ బ్యాంక్ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని సాధించడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులు సేకరించిన విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – విత్తనాల సేకరణ అనేది కేవలం ఒక పోటీ మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణకు పునాది అని, విత్తనాలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వం అందించగలుగుతాం అని అన్నారు. ప్రతి విత్తనం ఒక జీవనాధారం, అది ఔషధ విలువలు, ఆహార భద్రత, జీవవైవిధ్యాన్ని కాపాడుతుంది అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సీడ్ కలెక్షన్లో భాగంగా అత్యధికంగా 362 రకాల విత్తనాలు, 440 కిలోల విత్తనాలను సేకరించినందుకు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది చూపిన నిబద్ధత ప్రశంసనీయమని ఆయన తెలిపారు. ఈ సందర్శన సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోనే ఒక నర్సరీని ఏర్పాటు చేసి, వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో సీడ్ గిఫ్ట్ బాక్స్ను ఏర్పాటు చేసి, సమాజంలో విత్తనాల మార్పిడి, పంపిణీకి అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయి సీడ్ బ్యాంక్ పోటీల్లో విజయం సాధించిన ఈ పాఠశాలకు ఇవ్వబోయే రూ.50,000/- నగదు బహుమతితో పాటు, అదనంగా జిల్లా స్థాయి నిధులు కేటాయించి విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సీడ్ బ్యాంక్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం కాపాడటం, భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వం అందించడం లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంఈఓ వీరాస్వామి, ప్రధానోపాధ్యాయురాలు విమల మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గ్రామీణుల జీవనశైలిని ప్రతిబింబించే సముదాయాల వివరనే పి ఆర్ ఏ

**-ఉల్లాసంగా పాల్గొన్న వీణవంక రైతులు..**

**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 15( తెలంగాణ పత్రిక).**

మల్లారెడ్డి విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ 'సైనసెస్ నుండి 'రావెవ్' ప్రోగ్రామ్ జమ్మికుంట కేవికే వారి సహకారంతో సోమవారం వీణవంక లో ప్రతి గ్రామంలో జరిగే అంశాలను కండ్లకు కట్టినట్లుగా, గ్రామీణుల జీవన శైలిని చిత్రాలతో రైతులకు వివరించారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థులు పిఆర్ఎ" ను వివరిస్తూ.. (గ్రామీణ అంచనా )-పి అరిఐ అంటే గ్రామీణ ప్రజలు తమ జీవితాలు, సమస్యలు, అవకాశాల గురించి స్వయంగా విశ్లేషించుకోవడానికి ఉపయోగించే పద్ధతుల సముదాయం. ఇది బయటి నుండి వచ్చే నిపుణులు, అధికారులు ప్రజలకు పరిష్కారాలు చెప్పడం కాకుండా, ప్రజలే తమ సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు కనుగొనడంలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుంది. ఈ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే, స్థానిక ప్రజల



జ్ఞానం,అనుభవాన్ని గౌరవించడం, వారిని నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో భాగం చేయడం, దీనివల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆ ప్రాంతానికి, అక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగాఉంటాయి.పిఆర మొక్క ప్రాముఖ్యత..(ప్రజలకు సాధికారత)-ప్రజలు తమ సమస్యలనుపరిష్కరించుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. (స్థానిక జ్ఞానానికి గౌరవం) బయటి నిపుణులు స్థానిక ప్రజల జ్ఞానం, అనుభవం నుండి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.(మెరుగైన



ప్రణాళిక)- ప్రజల అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి కల్పిస్తుంది. (సహాయ సహకారాలు) - ప్రజల కలిసికట్టుగా పనిచేయడానికి,సహకరించుకోవడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలో వీణవంక రైతులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు ప్రీతి,శోభా, నికిత, ప్రసీద, ప్రియాంక, నందిత, ప్రణతి, లావణ్య,మనీషా తదితరులు పాల్గొన్నారు.

# “"మాకెందుకు నిబంధనలు మాకున్నాయి సంబంధాలు""

**-“చట్టం పేదలకు కత్తి,,, పెద్దలకు కవచమా?”**

**-పిర్యాదులకు పట్టించుకొని మున్సిపల్ అధికారులు**

**-అక్రమమా? అనుమతులా? లేక అధికారుల ఆశీస్సులా?**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15:**

అనుమతి పేరుతో అక్రమం అవినీతి దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనం దుండిగల్ మున్సిపల్ పరిధిలో వెలసిన ఈ జీం5 భవనం. అనుమతులు లేని భవనాలు గగనమేరిస్తుంటే అధికారులు నోరుమూసి కూర్చోవడమా? దుండిగల్ మున్సిపల్ పరిధిలో వెలసిన జీం5 భవనం అక్రమ నిర్మాణాల అడ్డాగా మారి స్థానిక ప్రజల్లో ఆగ్రహం రగులుతోంది.“ పేదవారు ఇల్లు కట్టుకుంటే ఒక ఇంటి అనుమతి కోసం నెలలకొద్దీ ప్రదక్షిణాలు చేయాలి....మరి ధనికులకు,, వీళ్ళకు క్షణాల్లో క్లియరెన్స్ ఎలా?” అని స్థానికులు మండిపడుతున్నారు.

**అధికార పార్టీ అండతో అక్రమ నిర్మాణం...**



దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మ, లాల్ బహదూర్ నగర్ లోని ఓ బిల్డర్ దర్జాగా అక్రమ భవంతుల నిర్మాణం చేపడుతున్నాడు. స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకుని తాను నిర్మించేదే సక్రమం,,, చేసేదే చట్టం అనే రీతిలో మాకు అడ్డొచేది ఎవడు అనేలా ఇష్టానుసారంగా నడుచుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి జవాబుదారితనంగా ఉండాల్సిన నేత ఎలాంటి అనుమతులు పొందకుండా జి ం 2 అనుమతితో జి ం 5 చేపడుతూ చట్టాల్ని తుంగలోతొక్కి ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి.



అసలు అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలను చేపట్టడం పలు విమర్శలకు తావిస్తుంది.

**ప్రశ్నించిన అధికారులకు బెదిరింపులు**

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ మున్సిపల్ అధికారులు సదరు నిర్మాణదారుడు దగ్గరికి వెళ్లి అడగ్గా టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు సమాచారం. దీంతో స్థానికంగా ఎవరు ఫిర్యాదులు చేసినా ఆ బిల్డర్ చేపట్టిన అక్రమ భవన నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదు.

# హామీలు అమలు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోపాల్ దాస్ యాదగిరి.**

**-మందకృష్ణ పిలుపుమేరకు తహశీ ల్దార్ కార్యాలయం ముందు ధర్నా.**

**గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోపాల్ దాస్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సోమవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల4000/ నుండి6000/- వృద్ధులు, వితంతువులు, ఒంటరిమహిళల 2000/- నుండి నుండి 4000 పెన్షన్ను వెంటనే అమలు చేయాలని కోరుతూ





మండల వికలాంగుల తో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా నేటికీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, గత ప్రభుత్వం మాదిరిగానే 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని



పెన్షన్ దారుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతోందని ప్రతినెల 5వ తారీకు లోపు పెన్షన్ పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం నాయబ్ తహాశీల్దార్ ఎన్ నీలిమ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగారం రమేష్, కచ్చి గల మధు, బొంత ఎల్లయ్య, మండల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని ఏళ్ల భూ సమస్య ను పరిష్కరించాంబీలెప్ప కెనాల్ పనులు ప్రారంభం. ప్రభుత్వ విప్ ఐలయ్య





**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి: 15**

ఏళ్లుగా సొంతం అన్నదమ్ముల పంచాయతీతో లెఫ్ట్ కెనాల్ పనులు నిలిచిపోయిన విషయం దృష్టిలో ఉంచుకొని వెంకటయ్య, బిలియా నాయకు లను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి దగ్గరికి వెళ్లి ఇద్దరికీ న్యాయం జరిగే విధంగా మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కందిగడ్డ తండా నుండి మందన పల్లి కి వచ్చే లెఫ్ట్ కెనాల్ కాలువ పనులను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసమే పనిచేసింది అన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు ప్రారంభించి వాటిని దృష్టిలో ఉంచుకొని ఈ కెనాల్ పనులు పూర్తయితే అశ్వరావుపేట రిజర్వాయర్ నుండి వచ్చే వచ్చే నీరు సాయి గూడెం ,కందిగడ్డ తండా,మందనప ,టంగుటూరు ,సారాజుపేట, కొల్లూరు, గొలనుకొండ, తూర్పు గూడెం గ్రామాల చెరువులు నిండుతాయ్ అన్నారు. బిక్కేరు వాగులో సాయి గూడెం చెక్ డాం వద్ద కలిసి పోతుందన్నారు. దాదాపు వేళ హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుందన్నారు. అశ్వరావుపేట నవాబ్పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గం లో ఆగిపోయిన కాలువలను ఇప్పటికే ప్రారంభించామన్నారు. చెరువులు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకు సాగు నీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, పట్టణ అధ్యక్షుడు ఏజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎగ్గిడి శ్రీశైలం, ఉట్టుకూరి సురేష్, క్రాంతి నాయక్, కంతి మధు, సైదాపురం సురేష్, గాజుల వెంకటేష్, గాదె సోమిరెడ్డి, బంద్రు జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన దుర్గం వినోద్ కుమార్





**జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్15(తెలంగాణ పత్రిక)**

జన్నారం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ సీనియర్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం నల్గొండ జిల్లాలో జరిగిన 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. తెలంగాణ యోగా అసోసియేషన్ ఇంచార్జ్ కార్యదర్శి సిద్ధిరెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మనోహర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున వచ్చే నెలలో 9 నుంచి 12వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం మైసూర్ లో జరగబోయే పోటీలలో వినోద్ పాల్గొననున్నారు.యోగా పోటీలకు ఎన్నికైన వినోద్ ను ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు అభినందించారు.

## మెదక్ జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,15(తెలంగాణ పత్రిక):**



ఈ రోజు శ్రీ యం. కృష్ణమూర్తి మెదక్ సీసీఎస్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు,ని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి కి శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లా ఎస్పీ టాస్క్ ఫోర్స్ బాధ్యతలను కూడా సీసీఎస్ ఇన్స్పెక్టర్ కి ఇంచార్జ్గా అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అలాగే పేకాట, గాంబ్లింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కఠినంగా అణచివేయాలని అన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రంలోని ఈనాడు రిపోర్టర్ రామారావు తండ్రి ఇటీవల మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ మండలంలోని విట్టోలి గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అష్ట గ్రామానికి చెందిన సురుగుల పోశెట్టి ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భైంసా,ముధోల్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి,ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్, దేవిదాస్, శ్రీనివాస్, శరత్ ,పోతారెడ్డి,శివాజీ, కిషన్ పతంగే,దిగంబర్, పల్లె నగేష్, నజీమ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**మంచిర్యాల, తెలంగాణా పత్రిక, సెప్టెంబర్ 15:**

సోమవారం మంచిర్యాల జిల్లా లక్ష్మీనగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో హిందీ దివస్ ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు గొప్ప హిందీ కవులు సూరదాస్,కబీర్ మరియు తులసీదాస్ వేషధారణలో నాటికను ప్రదర్శించి హిందీ సాహిత్య గొప్పతనాన్ని చాలా బాగా వివరించారు.ఈ రోజున ప్రధానోపాధ్యాయుడు హిందీ ఉపాధ్యాయులను సత్కరించారు.సోషల్ మీడియా విద్యార్థులపై ఎలా ఎక్కువ ప్రభావం చూపుతుందో దీనిపై విద్యార్థులు మైమ్ రోల్ ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు నాగరాజు జయశ్రీ,ప్రిన్సిపాల్ అయూబ్,డీన్ శ్యామ్, ఇంచార్జిలు అనగమాత కృష్ణవేణి,హిందీ ఉపాధ్యాయులు సఫియా, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# మైతాపూర్ దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక






రాయికల్ సెప్టెంబర్ 15(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన ఓటు పద్దతి ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హిందీ భాష దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలను ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు జడల విజయశ్రీ ని ఘనంగా సన్మానించారు అదేవిధంగా హిందీ భాష పై క్విజ్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తాడూరు సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడి కాడి కొమురయ్య అజ్మీర కవిత శనిగరం నారాయణ జడల విజయశ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బల్మూరి చొరవతో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక):



వీణవంక మండలంలోని పలువురు ఇటీవల కాలంలో అనారోగ్య బారిన పడి, సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోనగా, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పందించి, మామిడాలపల్లి కి చెందిన నల్లల దేవేందర్ రెడ్డి(24,000), కర్ర భగవాన్ రెడ్డి(58,500), పెంచాల అన్నపూర్ణ(44,500) రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను తెలంగాణ ప్రభుత్వ ఎమ్మెల్సీ,పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అందజేశారు.

# మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవుని గుట్ట రైతులు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.



బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండలంలోని దేవుని గుట్ట గ్రామ రైతులు నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఉన్న మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మకు ధూపాదీప నైవేద్యాన్ని సమర్పించి, మేకపోతును కోసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ప్రతి ఏట నిజంసాగర్ ప్రాజెక్టు వద్ద ఉన్న మైసమ్మ ఆలయంలో దేవుని గుట్ట రైతులు వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకుంటామన్నారు. గ్రామంలోని పాడిపంటలు సమృద్ధిగా పండాలని తండావాసులు వచ్చి దేవుణ్ణి వేడుకుంటామన్నారు. తండాలోని ఉన్న ప్రజలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దీవించామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఉన్న బాన్సువాడ నియోజకవర్గంలోని ఉన్న రైతులు తాండావాసులు ప్రత్యయేట వచ్చి మొక్కులు సమర్పించి కోరికలను తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని గుట్ట తండా నాయక్,కారోబారి, రైతులు పుండలిక్ నాయక్ దేవులా నాయక్ సీతారాం నాయక్ నారాయణ తారాసింగ్ కిషన్ రవి తుకారం సురేష్ ధన్సింగ్ రాజు సేవాలాల్ సేన జిల్లా,మండల అధ్యక్షులు యువ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

-రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల పై ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి

-ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కి వినతి పత్రం అందించారు అనంతరం తిరుపతి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ముగా చెవిటి, బోధకాలు, డయాలసిస్ పేషంట్లు, హె చ్ ఐ వి పేషంట్లు,నేత, గీత, బీడీ కార్మికుల పింఛన్లు 2000 నుండి 4000 మానసిక వికలాంగుల పింఛన్ల 4000 నుండి6000 తో పాటు శరీర కండరాల రక్తహీనత కలిగిన వారికి 15000 రూపాయలు పెంచి వారికి భరోసాగా ప్రజ ప్రభుత్వం ఉంటుందని ఎన్నికల మేనిపెస్టో లో పెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 20 నెలలకుపై గడిచిన ఇప్పటి పింఛన్లు




పెంచకపోవడం బాధాకరం పెంచాను దారులకు అండగా మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో 2007 స్థాపించిన విహెచ్ పిఎస్ పోరాటం ద్వారా పలు మార్లు ఉద్యమం చేసి సాధించిన పింఛన్లే ఇప్పుడు వీరు పొందుతున్నారు, ప్రభుత్వం మాట ఇచ్చి 20 నెలలకు పై గడిచిన ప్రతి పక్షం సరైన పాత్ర పోసించకపోవడం మరోసారి పింఛన్ దారులకు అండగా గత 2 నెలలుగా పోరాటం చేస్తున్నాడు ఈ నెల 15 తేదిన తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మండల





తాహసిల్దార్ ముట్టడి కి పిలుపునివ్వడంతో గంభీరావుపేట ఎమ్మార్పీఎస్ మండల శాఖ పూర్తి మద్దత్తు ప్రకటిస్తూ పెన్షన్ దారులకు అండగా నిలుస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ నాయకులు ఇరిగి పర్శరాములు గ్యార శంకర్ గొల్లపల్లి స్వామి తుడుం ప్రశాంత్ గొల్లపల్లి తిరుపతి శనిగరపు ప్రవీణ్ ఎర్రోళ్ల శ్రీహరి ఇరిగి ప్రవీణ్ మోతే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్. మల్లయ్య, మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువా, జ్ఞాపికతో సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్ గౌడ్ మాట్లాడుతూ...




అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు మల్లయ్య కృషి చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఇక్కడి పాఠశాల లోనే ఉన్నారని, ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బుడిగె సతీష్ గౌడ్ హామీ ఇచ్చారు. గతంలోనూ పాఠశాల అవసరార్థం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఈసారి సొంత ఖర్చులతో పాఠశాల భవనానికి పెయింటింగ్ కూడా వేయించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్నా.. తీర్చేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, అర్రెం వీరస్వామి, బొల్లి సారయ్య, సమ్మెట శ్రీనివాస్ గౌడ్, భూపతి శ్రీను, బత్తుల రామన్న, గుర్రం ప్రభాకర్, పొడకంటి క్రాంతి, గణేష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల రవాణా కష్టాలకు చెల్లు

-కరీంనగర్ మెడికల్ కాలేజీకి బస్సును అందజేసిన కేంద్ర మంత్రి

-మెడికల్ కాలేజీకి జనరేటర్, ఆర్వో ప్లాంట్లతోపాటు కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ

-మంచి భవనంలోకి మెడికల్ కాలేజీ సూచించిన కేంద్ర మంత్రి

-కేంద్ర మంత్రి చొరవతో తమ కష్టాలు గట్టెక్కాయంటున్న మెడికల్ విద్యార్థులు

-బండి సంజయ్ కు ప్రత్యేక క్రుతజతలు తెలియజేసిన మెడికల్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15:

కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు రవాణా కష్టాలు తొలిగిపోయాయి. విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. విద్యార్థుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బస్సును అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధులతోపాటు దాతల నుండి సేకరించిన నిధులతో బస్సును ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో నూతన బస్సుకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఆ బస్సులో కేంద్ర మంత్రి కొద్దిదూరం ప్రయాణించారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మెడికల్ కాలేజీ





విద్యార్థులుండే హాస్టళ్లు మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. బాలికలకు తీగలగుట్టపల్లిలో, బాలురకు సీతారాంపూర్, దుర్గమ్మగడ్డలో హాస్టళ్లు ఉండటంతో అక్కడి నుండి మెడికల్ కాలేజీకి వచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి ఇదే విషయంపై మొరపెట్టుకున్నారు. తప్పనిసరిగా మీ ఇబ్బందులను తీరుస్తానని హామీ ఇచ్చిన బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారం. ఎంపీ లాడ్స్ తోపాటు దాతల సహకారంతో నూతన బస్సును మెడికల్ కాలేజీకి అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో ఉన్న ఇబ్బందులను స్వయంగా కేంద్ర మంత్రి సంజయ్ విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య ఉందని పేర్కొనగా కాలేజీ, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పగా... ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆ బాధ్యత తాను తీసుకుంటానని, త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కరెంట్ లేనప్పుడు మెడికల్ కాలేజీ చీకట్లో మగ్గుతోందని, ఇబ్బంది అవుతోందని విద్యార్థుల పేర్కొనగా అతి త్వరలోనే జనరేటర్ కొనుగోలు చేసి అందజేస్తానని ప్రకటించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను నెలరోజుల్లో మరో మంచి భవనంలోకి మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. బండి సంజయ్ ఉదారతను మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు ప్రశంసిస్తున్నారు. తాము పడుతున్న కష్టాలను గుర్తించి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రికి మెడికల్ కళాశాల విద్యార్థులు క్రుతజతలు తెలియజేశారు.

# అక్రమ షెడ్లకు అనుమతులు అక్కర్లేదా

-తుర్కయంజాల్ లో అడ్డగోలుగా వెలస్తున్న షాపులు

- మున్సిపల్ ఆదాయానికి గండి

తుర్కయంజాల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక):-

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ముఖ్య కూడళ్లు,ప్రధాన రోడ్ల వెంట ఎక్కడబడితే అక్కడ రేకుల పైకప్పుతో కొందరు యజమానులు ఏకంగా షాపులను నిర్మిస్తున్నారు.ఆ నిర్మాణాలకు స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు.చకచకా నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ షాపులకు ఇతరులకు కిరాయికి ఇచ్చి రూపాయలు లక్షలలో పోగు చేసుకుంటున్నా%%% క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడంతో మున్సిపల్ ఆదాయానికి లక్షల్లో గండిపడుతుంది.తుర్కయంజాల్ మున్సిపాలిటీ కొన్నేళ్లుగా అభివృద్ధిలో దూసుకుపోతుంది.పట్టణం నలువైపులా విస్తరించి ఎన్నో కొత్త కాలనీలు వెలుస్తున్నాయి.మున్సిపాలిటీలో



రవాణా సౌకర్యంతో పాటు వ్యాపార సౌకర్యాలు పెరిగాయి.దీనిని అధునిక చేసుకొని ముఖ్య కూడళ్లతో పాటు ప్రధాన రోడ్ల వెంట కొందరు భవన యజమానులు స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే రేకుల పైకప్పులతో పాటు షెట్టర్లు బిగించి షాపులను పక్కాగా నిర్మిస్తున్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట రేకుల పైకప్పుతో పక్కాగా షాపులను నిర్మించి కిరాయికి ఇచ్చి నెలకు కనిష్టంగా ఐదు వేల నుండి పదివేల వరకు వసూలు చేస్తున్నారు.అలాగే వివిధ ప్రాంతాల్లో రేకుల షెడ్లు ఎక్కడబడితే అక్కడ వెలుస్తున్నాయి.వీటిలో వివిధ




వ్యాపార,వాణిజ్య లావాదేవీలు యధేచ్ఛగా కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమంగా నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఈ దుకాణ సముదాయాల నుంచి మున్సిపాలిటీకి ఏమాత్రం ఆస్తి పన్ను రావడం లేదు.ముఖ్యంగా వీటిని కట్టడి చేయడానికి టౌన్ ప్లానింగ్,రెవెన్యూ విభాగం అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారీగా ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పేదింటి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకే షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం

**దేవరుప్పుల మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్**

**- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**దేవరుప్పుల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

పేదింటి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి



చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.10,05,500 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి ఒక పెద్ద సహాయక హస్తం అవుతోందన్నారు. ప్రతి అర్హుడికి వద్దకు సహాయం చేరేలా కృషి చేస్తున్నానన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జంక్షన్ల సుందరీకరణ పనుల అవినీతిపై విచారణ జరిపించాలి.సిపిఐ

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15:**

కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా పలు చౌరస్తాల్లో జరిగిన జంక్షన్ ల పనులలో పూర్తిగా అవినీతి జరిగిందని అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్లను, ఇంజనీరింగ్ అధికారులు పై చర్యలు తీసుకోవాలని అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గత పాలకవర్గం లక్షల రూపాయలు వెచ్చించి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించిందని అయితే ఈ యొక్క పనులు టెండర్ సమయంలో పేర్కొన్న ధర కంటే ఎస్టిమేషన్ మించి ఖర్చు అయిందని కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై మున్సిపల్ నుండి అధిక మొత్తంలో ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. నగరంలోని గీతా భవన్ చౌరస్తాకు 45 లక్షల టెండర్ తో పని ప్రారంభమైతే పూర్తయిన సమయానికి దీనిని 95 లక్షలు గా చేసి కాంట్రాక్టర్



బిల్లు దోచుకున్నాడని దీనిపై మున్సిపల్ అధికారులు నోరు మెదపకుండా బిల్లు చెల్లించడం చూస్తుంటే ఇందులో ఎంత అవినీతి జరిగిందో అర్థం అవుతుందన్నారు. పద్మ నగర్ చౌరస్తాలో జరిగిన జంక్షన్ పనులకు 20 లక్షలు టెండర్ పిలిచారని ఇప్పుడు 50 లక్షల బిల్లు కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ అధికారులు కలిసి పెట్టారని అప్పనంగా 30 లక్షల ఎక్సెస్ చేసి బిల్లు దోచుకోవాలని కాంట్రాక్టర్ చూడడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మకల్ చౌరస్తాలో చేసిన జంక్షన్ పనులు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని బొమ్మకల్ గ్రామం మున్సిపల్ లో కలవక ముందే దానికి టెండర్ పిలిచి పనులు చేయించారని దీని పనులు చేయొద్దని దీనిపై కేసు ఉండగా కూడా పనులు చేశారని పేర్కొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చొక్కా రావు జంక్షన్ కు 2022 సంవత్సరంలో టెండర్ వేసి పనులు పూర్తి చేశారని పనులు పూర్తయి మూడు సంవత్సరాలు దాటిన తర్వాత మున్సిపల్ అధికారులు తప్పుడు రికార్డులు సృష్టించి కొటేషన్ టెండర్ పెట్టి రీ షెడ్యూల్ చేసి కాంట్రాక్టర్ బిల్లు పెట్టడం చూస్తుంటే మున్సిపల్ లో ఎంత అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో అర్థమవుతుందన్నారు. వీటితో పాటు ఇంకా అనేక జంక్షన్ లలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి అవినీతికి అక్రమాలకు పాల్పడ్డ కాంట్రాక్టర్లపై, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చామని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**-ఆరు అర్జీలు స్వీకరణ**

**-నామ మాత్రంగా అధికారుల హాజరు**

**పినపాక,, సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక)**

పినపాక తహాశీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధరకాల ప్రజాసమస్యలపై వినతులు తెలుసుకొని వాటి పరిష్కారానికై సోమవారం నాడు తహాశీల్దార్ గొంది గోపాలకృష్ణ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని 71 గ్రామాలనుండి 6 అర్జీలు మాత్రమే రావడం విశేషం. వీటిలో ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి, పారిశుధ్య పనులు,పాఠశాల ప్రహరీ లకు సంబంధించిన వినతులు అందినట్లు తహాశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. అర్జీలను ఆన్లైన్ లో నమోదుచేసి




సంబంధిత శాఖలకు పంపనున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూతూ మంత్రంగా అధికారుల హాజరు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి మండలపరిషత్, వ్యవసాయ శాఖ, వైద్య, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్ అండ్ బి మరియు మిషన్ భగీరథ అధికారులు మాత్రమే హాజరైనారు. మిగతా శాఖల అధికారుల జాడ కానరాలేదు. వచ్చిన అధికారులు కూడా పూర్తి స్థాయిలో సమయం కేటాయించలేదు. కొంతమందికారులు మొహాలు మాత్రమే చూపెట్టదలచారు. ప్రజావాణి కార్యక్రమం ఆకాంక్షను నెరవేరదలచినవారైతే అన్ని శాఖల సమన్వయంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తే కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆసక్తితో పాటుగా నమ్మకం కలుగుతుందనేది ప్రజల మాట

# నేడే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**-మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి**

**జిల్లా కోర్ కమిటీ సభ్యుడు జింక శ్రీధర్**

**వేములవాడ, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ లో మాదిగల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16వ తేదిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ మరియు గౌరవ శాసనసభ్యులకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడితూ రాజన్న



సిరిసిల్ల జిల్లా మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుండి కే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్దకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కే కన్వెన్షన్ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్ కు మరియు శాసనసభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సమ్మేళన కార్యక్రమన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాదిగ రక్త బాంధవులందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, బోయిన్పల్లి సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బొడ్డు నారాయణ, జింక శ్రీధర్, గుడిసె మనోజ్ కుమార్, మల్లారం హరిష్, లక్కే దినాకర్, నేదురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియింబర్స్మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ వారిదే

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,సెప్టెంబర్,15, తెలంగాణ పత్రిక.**



విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ భారత రాష్ట్ర సమితిదేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళ్లు పెండింగ్లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు.యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు.

# తన అన్న ఆశయానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నీ మరింత బలపరిచేందుకు నిత్యం ప్రజల్లో ఉంట



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 15,(తెలంగాణ పత్రిక)**



కాంగ్రెస్ కార్యకర్త స్వర్గీయ డి.సురేష్ నాయక్, మాజీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడి జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ నాయక్, చిత్రపటానికి నివాళులర్పిస్తూ సురేష్ నాయక్ తో తమకు ఉన్న అనుబంధాన్ని తను పార్టీ కోసం ఏ విధంగా కష్టపడ్డారు అనే విషయాన్ని గుర్తు చేసుకున్నారు, మాదాపూర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన అన్న ఎంతో కష్టపడ్డారని సురేష్ నాయక్ సోదరుడు ప్రస్తుత మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ నాయక్, గుర్తు చేసుకుంటూ తన అన్న ఆశయానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నీ మరింత బలపరిచేందుకు నిత్యం ప్రజల్లో ఉంటానని అనరు, తదనంతరం సురేష్ నాయక్, జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమానీ నిర్వహించినరూ. ఈ కార్యక్రమానికి రఘునందన్ రెడ్డి, ఈ, సుబ్బారావు, కౌశల్, సమీర్, హయాజ్ హైమద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు సురేష్ నాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# వేతనాలు రాక ఈ పంచాయతీ ఆపరేటర్ రైలు కింద పడి మృతి



**నల్లబెల్లి సెప్టెంబర్ 15 తెలంగాణపత్రిక**

నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో సూర్యపేట జిల్లా తుంగ తుర్తి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు ఆత్మహత్య చేసుకున్న ఏలేటి సోమిరెడ్డి కి నివాళులు అర్పించడం జరిగింది రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిడోవో పసరగొండ రవి సీనియర్ అసిస్టెంట్ శారదామని జూనియర్ అసిస్టెంట్ శైలేజా పరం జ్యోతి టైపిస్ట్ గంగాధర్ కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్ రజినీకాంత్ అఫ్రోజ్ మని విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాల్గొన్నారు

# కాకయ్య మందిర భూములపై అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గెంట్యాల వెంకటేష్ డిమాండ్



**నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక)**

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం తల్వేద గ్రామంలోని కాకయ్య మందిరానికి చెందిన భూములను కాపాడాలని కోరుతూ రాష్ట్రీయ వానరసేన జిల్లా కన్వీనర్ గెంట్యాల వెంకటేష్ కలెక్టర్ ను కోరారు.. ఆలయం కోసం దానం చేసిన దేవాలయ భూమి, దళిత కాలనీ రోడ్లు, గ్రామ అవసరాల కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ సీలింగ్ భూములను మాజీ సర్పంచ్ గడ్డం గంగారెడ్డి అక్రమంగా తన కుమారుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు.. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ భూములపై మాజీ సర్పంచ్ రైస్ మిల్ నిర్మించి గ్రామస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇప్పటికే ఆర్మూర్ ఆర్డిఓ విచారణలో నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ భూమిని నలుగురు కుమారుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినందున, ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ కి ఘన సన్మానం

హుజురాబాద్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)



సోమవారం రోజు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుల వారి ఆదేశానుసారం ఇంజనీర్స్ డే సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ ఇంజనీర్ వికాస్ ని వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ వారు మాట్లాడుతూ... ఇంజనీర్స్ డే సందర్భంగా, దేశాభివృద్ధికి నిరంతరం కృషి ఇంజనీర్లు సమాజంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మన దైనందిన జీవితంలో చూసే రహదారులు, భవనాలు, సాంకేతిక సాధనాలు, వాహనాలు, వంతెనలు వంటి వాటి నిర్మాణం వెనుక ఇంజనీర్ల అపారమైన కృషి ఉంది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అఖిలాండం,సెక్రటరీ నూక సంధ్యారాణి,ట్రెజరర్ దోమకుంట్ల జ్యోతి,వనిత క్లబ్ వనితలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) సంపత్ రావు



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (71) దరఖాస్తులు రాగా, అందులో (26) రెవెన్యూ, (06)ఇందిరమ్మ ఇండ్లు కోసం , (07)పెన్షన్, (06)ఉద్యోగం, ( 26)ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీ విశ్వకర్మ వ్రతం

గొల్లపల్లి సెప్టెంబర్ 15తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ గాయత్రీమాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం త్వష్టబ్రహ్మ పూజ మంటప పూజలు మరియు సాముహిక విశ్వకర్మ వ్రతం నిర్వహించారు అనంతరం భక్తులకు విశ్వకర్మ సూక్తం తో మహదాశీర్వచన0 తీర్థ ప్రసాదాలు మరియు మహా అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ నాయకులు స్థానిక నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుల మత వర్గ వర్ణ జాతి భేదం లేకుండా అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు బలభక్తుల కిషన్ పట్టణ అద్యక్ష కార్యదర్శులు పోలుకల రాజ గణేష్ దేవరకొండ కరుణాకర్ మరియు కార్యవర్గ కమిటీ సంఘ సభ్యులు గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు అందరు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన పింఛన్ హామీలను అమలు చేయాలి

-మండల అధ్యక్షులు ఎర్రోళ్ల యాదవరావు

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15:



పోతంగల్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవ రావు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి వినతి పత్రం రెవిన్యూ అధికారికి అందజేయడం జరిగిందన్నారు. ఆయన ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన పింఛన్ హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా ఎన్నికల్లో ఇచ్చిన పింఛన్ పెంచడం లేదని మండిపడ్డారు. వితంతులకు వికలాంగులకు వృద్ధులకు వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మారుతీ సంగయ్య సురేష్ సంజు ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందజేత

-పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి.

-మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులనుప్రారంభించడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డీ పీ ఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది కి ఇంచర్లలోని ఏకో పార్క్ వద్ద ప్రభుత్వ భూమి కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పట్టాలను అందచేశారు.

రైతులకు నష్టపరిహారం అందజేత

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మండలంలోని ఇంచర్ల గ్రామ శివారులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని తెలిపారు. జాతర సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, గత జాతర సందర్భంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు, దేవాదాయశాఖ అధికారులత, ఆర్కేటిలాజి అధికారుల తో పలు దాఫాలుగా సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంలో పలు రకాల నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. పూర్తిస్థాయిలో డిపిఆర్ తయారు అయిన అనంతరమే పనులను వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనుల్లో ముగిస్తామని తెలిపారు. గిరిజన పూజారులు, భక్తుల విశ్వాసం దెబ్బ తినకుండా ఆలోచనలు చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు నిలిచిపోయేలా మంచి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, పనులు ప్రారంభం ప్రారంభించక ముందే పలువులు పలు రకాల ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెరకెక్కిందని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, దట్టమైన అడవి ప్రాంతం తో పాటు పలు రకాల పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. గద్దెల ప్రాంతంలో చిన్న గద్దెలను మాత్రమే కొంత మార్పిడి చేసే అవకాశం ఉందని, గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని , ప్రపంచవ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నదని అన్నారు. ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకునే పనులను ప్రారంభించడం జరుగుతుందని, మేడారం ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరారు. ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అటవీ శాఖ వారు ఏకో పార్కును ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రాంతం రానున్న రోజులలో అందనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకా రుల ప్రతిభ

-బంగారు వెండి కాంస్య పతకాలు కైవసం

-అకాడమీ ఫౌండర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్

వేములవాడ,సెప్టెంబర్,15, తెలంగాణ పత్రిక.



కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలోనే సాయి మహాలక్ష్మి గార్డెన్లో షూటో రాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 కరాటే పోటీల్లో వేములవాడ ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వేములవాడ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మొత్తం 60 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటగా, వారిలో పలువురు బంగారు, వెండి, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మొత్తం 25 బంగారు, 18 వెండి, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే స్పారింగ్ విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ కప్ ను గెలుచుకున్నారు. సాధించారు ఈ సందర్భంగా జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ తమ అకాడమీ విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే పోటీ లో తమ కృషితో మంచి ప్రతిభను చూపించారని, ఇది ఎంతో గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఒ కి నా వా స్పోర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్, సిహెచ్ సూర్య జయచంద్ర ఉన్నారు.

## మహిళా సాధికారిత, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మహిళా కాంగ్రెస్

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలో ఘనంగా మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం, మహిళా సాధికారిత, సామాజిక న్యాయం కోసం మహిళా కాంగ్రెస్ అహర్నిశలూ పోరాడుతున్నదని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నలు, అన్నారు. పాల్వంచ మండల పరిధి బసవతారకకాలనీ పంచాయితీ లోని సీతానగర్ కాలనీలో సోమవారం మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా లోని అన్నీ మండలాలకు చెందిన మహిళా కార్యకర్తలు కార్యక్రమంలో హాజరయ్యారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా,తోట దేవి ప్రసన్న, అధ్యక్షతన జరిగిన సభలో,కొత్వాల,మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళభ్యున్నతికి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మహిళా ఉచిత రవాణా సౌకర్యం, 200యూనిట్ల లోపు ఉచిత కరెంట్, 500 రూ " లకు వంట గ్యాస్ పంపిణీ వంటి పథకాలు చేపట్టారన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులు గెలిచేలా కృషిచేయాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల, దేవి ప్రసన్నలతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పాల్వంచ మాజీ జడ్పీటీసీ,యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ, సుజాతనగర్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాగేశ్వరరావు, బాలా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పొదిల జ్యోతి, పందాల సరిత, బత్తుల చంచమ్మ, బర్ల నాగమణి, గుగులోత్ కమలాబాయ్, బూరుగుపల్లి పద్మశ్రీ, సౌజన్య, సుగుణ, పార్వతి, శిరీష, కృష్ణవేణి, ప్రియాంక, కళ్యాణి, రాణి, హైమావతి, భవానీ, జయసుధ, సత్యవతి, చెల్లా వెంకన్న, రౌతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలగించాలి

-టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్:-క్షేత్రస్థాయిలో యూరియా పై రైతుల అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేసినందుకు జర్నలిస్టులు పైఅక్రమ కేసులు పెట్టినారు ,జర్నలిస్టులపై కేసులు తీసివేయని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతాం, కాంగ్రెస్ ప్రభుత్వం జరరిస్టులపై అక్రమ కేసులను పెట్టినందుకు నిరసనగా జిల్లా జర్నలిస్టుల యూనియన్ చేస్తున్న కలెక్టరేట్ ముట్టడికి మద్దతు తెలిపిన,టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫర్ సాంబశివరావు మరియు నాగరాజుల పై అక్రమ కేసులు వెంటనే తొలగించాలి,ఈ యొక్క కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ గారు మరియు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిష్ నాయుడు, దాసరి నాగేశ్వరరావు, సమ్మయ్య గౌడ్, వీరన్న, నవభారత్ ఆనంద్, అక్బర్ గాంధీ, ఆర్కె, తెలంగాణ సురేష్, బట్టు మంజుల, పత్తిపాటి శీను, ఆర్ వి రమణ, దాబా శంకర్, రాంబాబు, నరకట్ల రాజశేఖర్, బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జగ్గు తండా సేవియా, బొమ్మిడి రమాకాంత్, అచ్చ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రాంతాల్లోనే ఇందిర మహిళ నిర్మించుకోవాలి

-విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.

-మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులు సురక్షిత ప్రాంతాల్లోనే నిర్మించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం గోవిందరావుపేట మండలం మోట్లగూడెం, ఎస్.ఎస్.తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిందని, మొదటి దఫలో చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నిర్ణీత సమయంలో ఇండ్లను నిర్మించుకోవాలని, నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డి పి ఓ దేవ్ రాజ్, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దార్ల పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం. వి హె పి ఎస్.

మల్లంపల్లి( తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 15,జిల్లా బ్యూరో,

ములుగు జిల్లా,మల్లంపల్లి మండల కేంద్రంలో, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి.కళ్లెపెల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పియస్, వి హె పి ఎస్, మల్లంపల్లి మండల ఇన్చార్జ్ ఆధ్వర్యంలో జరిగింది,పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు చేయూత పెన్షన్లను పెంచాలని మరియు దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేయాలని ములుగు డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయాన్ని చేయుత పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ముట్టడించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగతా పెన్షన్ దారులకు రూ



4000 అలాగే పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 ఇవ్వాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారందరికీ నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని,వి హె పి ఎస్, రాష్ట్ర నాయకులు మంచోజ్ చంద్రమౌళి చారి, మహాజన్ గారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్షన్ దారులు రాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక కుట్రలు చేయడం జరిగింది.అయినా పెన్షన్ దారులు కదలి రావడం జరిగింది.ధర్నా జరుగుతున్న సంధర్భంగా గౌరవ డిప్యూటీ తాసిల్దార్ వి హె పి ఎస్ మంచోజ్ చంద్రమౌళి చారి మహాజన్,బయటికి, వచ్చి వినతి పత్రం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాతల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇన్చార్జి వికలాంగులు వృద్ధులు వితంతులు వి హె పి యస్, మల్లంపల్లి మండల అధ్యక్షుడు, బోయిని రాజయ్య, భానోత్ యాకుబ్, అల్లెపు శ్రీకాంత్, తూర్పాటి శ్రీను, ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మారాటి రవీందర్ మాదిగ. అధిక సంఖ్యలో చేయిత పింఛన్దారులు, తదితరులు పాల్గొన్నారు,

# ఆదర్శ పాఠశాల లో ఘనంగా హిందీ భాష దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 ధర్మారం

స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాలలో 14సెప్టెంబర్ హిందీ భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న హిందీ భాష దినోత్సవం జరుపుకుంటామని,భారత జాతీయోద్యమ సమయం లో అఖిల భారత ప్రజానికాన్ని ఏకం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు ఎంత గానో దోహదపడింది కనుక గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ



పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా 14 సెప్టెంబర్ రోజున హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటామని, నేటి విద్యార్థులకు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేలా విద్యార్థులు చేసిన టీ ఎల్ ఎం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది మరియు దేశం లో భవిష్యత్తులో హిందీ ద్వారా



పొందు ఉద్యోగ ప్రయోజనాలను విద్యార్థులందరికీ హిందీ ఉపాధ్యాయులు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు,మరియు హిందీ ఉపాధ్యాయులు ఏం ఏ ముస్తఫా, ఏం ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అఖిల్ పాషా ఆకస్మిక మరణం తీరని లోటు

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్..

అఖిల్ పాషా పార్థివ దేహానికి నివాళులర్పించిన ఈటెల..

హైద్రాబాద్ /వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు అఖిల్ పాషా ఆదివారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందగా, మాజీ మంత్రి, హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం అఖిల్ పాషా స్వగ్రామమైన చల్లూరు లో అంత్యక్రియలు జరగనుండగా, తనతోపాటు ఉన్న గత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, అఖిల్ పాషా అంతిమయాత్రలో పాల్గొని, అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు



లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయం నుండి తనతో పాటు కలిసి నడుస్తున్నారని, ఆయన మరణం తీరనిలోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. గత కొంతకాలంగా హుజురాబాద్ నియోజకవర్గానికి దూరమైన బీసీ నేత, సోమవారం చల్లూరు గ్రామానికి రాగానే, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను



మండల నాయకులు కలుసుకొని,సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాబోవు ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో కాషాయ జెండా రెపరెపలాడుతున్న సంకేతాలు,ఈటల రాకతో బలంగా వినిపిస్తున్నాయి.

# మా బ్యాంకు కస్టమర్ల కు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం

-యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ ప్రారంభించిన బ్రాంచ్ మేనేజర్..

హుజురాబాద్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)



మా బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించడమే మా లక్ష్యమని జమ్మికుంట యూనియన్ బ్యాంక్ మేనేజర్ దొరస్వామి నాయక్ తెలిపారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో యూనియన్ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ను బ్రాంచ్ మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో ఇప్పటికే యూనియన్ బ్యాంకు ద్వారా వివిధ రకాల సేవలను అందిస్తున్నామని మా బ్యాంకు కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సర్వీస్ పాయింట్ ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా కస్టమర్లకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధి సమ్మెట అచ్యుత్ ఆర్డిఓ కేమ్ చంద్ ఏరియా మేనేజర్ కిరణ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంప్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్లో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ను ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు విద్యార్థిని విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు 8 గ్రాముల కన్న తక్కువ హిమోగ్లోబిన్ ఉన్న విద్యార్థులకు ఐరన్ మాత్రం అందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, డాక్టర్ అరుణ, అఖిల్. పవిత్ర ఏఎన్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

-మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



యాచారం సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):-

మేడిపల్లి నక్కర్త జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదివిన పదవ తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్నారు.గత నెల 17న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయిన సూరిగి యాదయ్య ప్రమాదవశాత్తు సాగర్ రోడ్డు లో గునగల్ వద్ద ఆక్సిడెంట్లో క్రిందపడి తీవ్ర గాయలతో కోమాలో ఉన్నాడు.ఇది చూసి చలించిన 1999-2000 సంవత్సరం పదవ తరగతికి చెందిన చిన్న నాటి స్నేహితులు,కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో మిత్రులందరూ కలిసి వారి కుటుంబ సభ్యులకు తమ బాధ్యతగా 1 లక్ష 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి,తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.ఈ యొక్క కార్యక్రమంలో వరికుప్పల సుధాకర్,కలకొండ అంజయ్య,వేణుగోపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బోజయ్య,కొండల్ రెడ్డి,రాజు,ప్రభాకర్,కిరణ్ కుమార్,యాదగిరి గౌడ్,ముత్యాలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు రోడ్డు సౌక్యార్యం వేయాలి

-జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి కార్య వర్గ సభ్యులు దుర్గం దినకర్



వాంకిడి,సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామపంచాయతీ పరిధిలో లోని ఎనోలి ,కొలంగూడ గ్రామాలకు పీవిటీజి నిధులతో రోడ్డు మంజూరు అయినప్పటికీ అధికారుల అలసత్వం వలన రోడ్డు నేటికి పూర్తి కాకపోవడం వలన గిరి గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా ఈ మధ్య కురిసిన భారీ వర్షానికి ఉన్న రోడ్డు కూడా దెబ్బ తినడం వలన గ్రామస్తులు చిన్న చిన్న పనులకు కాలి నడకన వెళ్లాలన్న నడవలేని పరిస్థితి ఏర్పడింది. కనీసం రాకపోకలు కొనసాగించడానికి తాత్కాలికంగా మొరంతో నైనా రోడ్డు బాగు చేసి రాకపోకలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారిని కోరారు. అదే విధంగా గ్రామంలో వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాక త్రాగు నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా పాలనాధికారి ను కోరారు.వెంటనే స్పందించిన పాలనాధికారి సంబంధిత అధికారులను పిలిచి గంట లోపు సమస్య పరిష్కారం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్ , వి టీడీప వైస్ ప్రసిడెంట్ సిడం పగ్గు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొట్రంగె బాబూరావు,గ్రామ పటేల్ కొట్రంగె భీంరావు , ఆత్రం కట్టి గ్రామస్తులు పాల్గొన్నారు.

# యం.కృష్ణమూర్తి కి శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వీ.శ్రీనివాస్ రావు

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ : 15 (తెలంగాణ దిన పత్రిక)



శ్రీ యం. కృష్ణమూర్తి మెదక్ సీసీఎస్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి గారికి శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా ఎస్పీ టాస్క్ ఫోర్స్ బాధ్యతలను కూడా సీసీఎస్ ఇన్స్పెక్టర్ గారికి ఇంచార్జ్‌గా అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అలాగే పేకాట, గాంబ్లింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కఠినంగా అణచివేయాలని అన్నారు.

# పెన్షన్ల పెంపు కై వీణవంక తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక).

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీణవంక మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ ఆధ్వర్యంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, చేయూత పెన్షన్ దారులు, కొత్త పెన్షన్ దారులు తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయడం జరిగింది.వీణవంక మండల కేంద్రం లో వాడ వాడా ప్రతి వార్డు నుండి రావడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చినమాటనిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్నరూ రాబోయే స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెపుతామణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేయడం జరిగింది వీణవంక మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చెయ్యడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డేపల్లి రమేష్, మండల ఇంచార్జ్ అంతడుపుల సంపత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొరే అరుణ్ కుమార్,సీనియర్ నాయకులుకండె మహేందర్, ప్రభు, దసరాపు అశోక్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దసరాపు ప్రభాకర్,వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**-మొత్తం 185 దరఖాస్తుల రాక**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక)





ప్రజావాణి కు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 61,డీఆర్డీఏ కు 44,హౌసింగ్ శాఖకు 25,ఉపాధి కల్పన కార్యాలయం,ఎస్డీసీ కార్యాలయానికి 8 చొప్పున,విద్యా శాఖ,జిల్లా పంచాయతీ కార్యాలయానికి 6 చొప్పున,జిల్లా పౌర సరఫరాల అధికారికి 5,ఎస్పీ,జిల్లా లైబ్రరీ సెక్రటరీ,జిల్లా వైద్యాధి కారికి మూడు చొప్పున,మున్సిపల్ కమిషనర్ వేములవాడ,ఈడీఎంకు రెండు చొప్పున,జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల,ఏడీ ఎస్ ఎల్ ఆర్,డీఐఈఓ,సీపీఓ, సెస్,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి,ఈఈ ఆర్ అండ్ బీ,ఎస్ఆర్ఆర్ టెంపుల్ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్,జెడ్పీ సీఈవో వినోద్ కుమార్,డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ : 15 (తెలంగాణ దిన పత్రిక)

కౌడిపల్లి మండల కేంద్రంలో జరిగిన సేవా పక్షం కార్యాశాల లో ముఖ్య అతిధిగ SC మోర్చా అధ్యక్షులు నిరుడి మహిపాల్ మాట్లాడుతూ. ఈ నెల 17 న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు., సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతీ పోలింగ్ బూత్ కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ దేశాలకు భారత్ ను ఆదర్శంగా నిలిపిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల. అధ్యక్షులు రాకేష్ ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, సాయి,మండల ఉపాధ్యక్షులు మధు, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ సీనియర్ నాయకులు కొండాల్, ముక్క అనిల్ , పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

తెలంగాణ:- ప్రతినిధి సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక







సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002 లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దార్ల పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం, వి హె పి ఎస్,

**-గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు**

ములుగు (తెలంగాణపత్రిక)సెప్టెంబర్ 15,జిల్లా బ్యూరో,



ములుగు మండలం ములుగు జిల్లా ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి.కళ్ళేపెల్లి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ములుగు మండల ఇన్చార్జ్,పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు చేయూత పెన్షన్లను పెంచాలని మరియు దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేయాలని ములుగు డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయాన్ని చేయుత పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ముట్టడించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగతా పెన్షన్ దారులకు రూ 4000 అలాగే పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 ఇవ్వాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారందరికీ నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నివి హె పి ఎస్ రాష్ట్ర నాయకులు మంచోజ్ చంద్రమౌళి చారి,మహాజన్ గారు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెన్షన్ దారులు రాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక కుట్రలు చేయడం జరిగింది.అయినా పెన్షన్ దారులు కదలి రావడం జరిగింది.ధర్నా జరుగుతున్న సంధర్భంగా గౌరవ డిప్యూటీ తాసిల్దార్ వి హె పి ఎస్, మంచోజ్ చంద్రమౌళి చారి మహాజన్,బయటికి వచ్చి వినతి పత్రం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాతల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇన్చార్జి ,వికలాంగులు వృద్ధులు వితంతులు విహెచ్పిఎస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు.కనకం రాజు కొడారి సాంబయ్య మాదిగ రాష్ట్ర నాయకులు వీహెచ్పీఎస్ నాయకులు ఎనగందుల కుమార్ ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మారాటి రవీందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు,కోతి కార్తీక్ మాదిగ కొయ్యల రమ్య రేణిగుంట్ల వనమ్మ అంబాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :15(తెలంగాణ దిన పత్రిక)





సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 96 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ పథకాల ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**-ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగొని శివ కృష్ణ**

**-విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి విఫలం**

**-ప్రైవేట్ విద్యాసంస్థల నిరవధిక బందుకు కాంగ్రెస్ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలే కారణం**

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక ):-



పేద,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ పథకాలను ఎత్తివేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని రాష్ట్ర వీర పట్నం జిల్లా కన్వీనర్ దొంతగొని శివ కృష్ణ ఆరోపించారు.స్వయంగా ఈ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం వద్ద నయా పైసా లేవని వెల్లడించడం దీనికి బలాన్ని చేకూరుస్తున్నదని అన్నారు.గత ప్రభుత్వంలో అస్తవ్యస్తం అయిన విద్యావ్యవస్థను మా ప్రజాప్రభుత్వంలో గాడిలో పెడతామని,అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,అధికారంలోకి వచ్చి 20 నెలల కాలం దాటినప్పటికీ 8 వేల 500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను అరిగోస పెడుతున్నదన్నారు.ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారన్నారు.ఈ రాష్ట్రంలో పంచడానికి భూములు లేవు,చదువొక్కటే భవిష్యత్తు మారుస్తుంది,దానికోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తానని చెప్తున్న ముఖ్యమంత్రి విద్యార్థులు రోడ్లు ఎక్కి తమకు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని,సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని,ఉన్నత చదువులకు వెళ్లలేకపోతున్నామని నిరసనలు చేస్తున్నా కూడా,వారిపై కేసులు పెడుతున్నారు తప్పితే వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చట్లేదనీ,ఈ రాష్ట్రానికి 3 లక్షల 4 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని కేవలం విద్యారంగానికే 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించామని ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పిన ముఖ్యమంత్రి విద్యా శాఖ నిధుల వాడకం పై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమా అని అన్నారు.గతంలో ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయిల కారణంగా డిగ్రీ కళాశాలలు బందుకు పిలుపు నిచ్చాయని,సెమిస్టర్ పరీక్షలను సైతం బహిష్కరించాయని,ఇప్పటినుండి నిరవధిక బంద్ పాటించనున్నట్లు ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలలు ప్రకటించాయని దీనికి పూర్తిగా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని అన్నారు.ఈ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలవల్ల పేద విద్యార్థుల బతుకులు రోడ్డు పాలవుతున్నాయని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేసి,విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని,తర్వాత జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

రాయికల్ సెప్టెంబర్ 15 (తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రులలో జరపబడే కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను మరియు నూతన కమిటీ ఎన్నుకోబడిన సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు ,అధ్యక్షులు బేతి లక్ష్మారెడ్డి ,ఉపాధ్యక్షులు నేతుల మహేష్ ,పల్లికొండ రాజ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి యాచమనేని సంతోష్ రావు, కోశాధికారి కనికరపు రాజేష్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున గూడూరు మండల కేంద్రం పరిధిలోని గోవిందాపురం దుబ్బగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని, జోషి తండకు చెందిన కీఎఎశేఎఎ బానోతు లాల్యా, కీఎఎశే ధారావత్ వీరన్న లు ఇటీవల జగన్నాయకులగూడెం 365 జాతీయ రహదారి మూల మలుపు వద్ద, అతివేగంతో వస్తున్న బొలెరో వాహనం, టీవీఎస్ షాంప్ టూ వీలర్ పై వస్తున్న వీరిరువురిని ఢీకొట్టడంతోనే భానోత్ లాల్యా మృతి చెందాడు. తీవ్ర గాయాలైన ధారావత్ వీరన్న ను మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం, ఖమ్మంలోని ప్రైవేట్ దావకానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన





మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ స్వగృహాలకు వెళ్లి, వారిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, అదేవిధంగా మహోద్దైర్యంతో ముందుకు వెళ్లాలని మహోద్దైర్యం కల్పించి, ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తండా వాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన ఏర్పాటు

-ఏఐపీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎ ర్లగడ్డ సాయిబాబా మరియు సాయి విద్యార్థులకు సూచనలు ఇవ్వడం

తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 15.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఏఐపి ఎస్ యు ఉపాధ్యక్షులు మరియు బోధన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ గారి ఆధ్వర్యంలో ఈరోజు కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలపై చెడు వ్యసనాలపై దృష్టి సారించకూడదని యువతకు మంచి భవిష్యత్తు ఉందని సిగరెట్ గంజాయి మత్తు పదార్థాలను





స్వీకరించ కూడదని భవిష్యత్తులో ఒక గోలంటూ విద్యార్థులు పే ట్టుకోవా లంటూ విద్యార్థులకు సూచనలు ఇచ్చిన ఎక్సైజ్ సిఐ భాస్కర్ మరియు బోధన్ టౌన్. సీఐ వెంకటరమణ విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు పాల్పడకూడదని మరియు అదే విధంగా భవిష్యత్తులో తల్లిదండ్రులకు ఎ లాంటి ఇబ్బంది కలగకుండా మంచి ఉద్యోగం సంపాదించి వారి యొక్క పేరు ప్రతిష్ట నిలబెట్టాలని అలాగే కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సాఫ్ట్వేర్ మరియు మంచి ఉద్యోగం సంపాదించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# సిసి రోడ్లు మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలీ

ముున్సిపల్ కార్యాలయం ముందు ధర్న

ఆలేరు,తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఆలేరు మున్సిపాలిటీలోని కాటమయ్య నగర్ లో సీసీ రోడ్లు మురుగు కాలువ నిర్మాణం వీధి దీపాలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ కాటమయ్య నగర్ లో సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మాణం చేయకపోవడం వలన దశాబ్దాలుగా ఇల్లు నిర్మించుకొని ఉంటున్నప్పటికీ వర్షాకాలంలో ఇంటి నుండి బయటకు వచ్చి వీధిలో నడవలేని పరిస్థితులు నేడు ఉన్నాయని మున్సిపల్ పాలకవర్గం పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం లో చూపించడం లేదని సమస్యలు పరిష్కరించడంలోతీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు వెంటనే కాటమయ్య నగర్ నుండి ఆలేరు పెద్దవాగు వరకు మురుగు కాలువ నిర్మాణం చేయాలని కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణము మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య నగర్ నుండి జాతీయ రహదారి దర్గా వరకు రోడ్డు వేసి వీధి లైట్ల స్తంభాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సిసి రోడ్లు మురుగు కాలువలు ఇతర సమస్యల పై గతంలో కాలనీవాసులు ఎమ్మెల్యే గారిని కలిసి విన్నవించుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం లేదని వెంటనే ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే గారి దృష్టికి సమస్యలు తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ధర్నాలో పాల్గొన్న పలువురు "మేము ఇల్లు కట్టుకొని దాదాపుగా 30 సంవత్సరాలు గడిచినప్పటికీ మా వీధిలో సీసీ రోడ్డు రాలేదని మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు" కమిషనర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈరోజు కాటమయ్య నగర్ వాసులు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఘనగాని మల్లేశం, ఐలి చంద్రకళ, మోరిగాడి స్వరూప మద్దెల కుమార్, ధడక గణేష్, మోరిగాడి అనిత, మైలారం కళ్యాణి, కుడుదుల భాగ్య, కటకం పుష్ప, అంగిరేకుల భాగ్య, రచ్చ వజ్రమ్మ, బేతి పద్మ, కడవేరు ఉమా, కడివీరు లక్ష్మి, మోరిగాడి దేవి, బేతి రఘురాములు, లక్కాకుల శ్రీను, రేగోటి నరేందర్, మురిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచాలి...

-వికలాంగులు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

-తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

హుజురాబాద్, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని తహసిల్దార్ కార్యాలయం కార్యాలయం వరకు వికలాంగుల సంక్షేమ సంఘం, ఎమ్మార్పీ ఆధ్వర్యంలో ర్యాలీ, డిప్యూటీ తహసిల్దార్ నీలం శ్రీనివాస్ కు వినతి పత్రం సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 పెన్షన్



పెంచాలని,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. సీఎంరేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచుతామని అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు . లేనియెడల రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంబాల రాజ, జమ్మికుంట మండల ఇన్చార్ కో ఇన్చార్జి మిట్టపల్లి రాజేష్ , ముత్యాల రంగయ్య , నేర్పాటి రవి , గుండ్ల నాని , సిహెచ్ వైకుంఠం, దాసరపు రవి, ఎండి సాదిక్, శారద, సమ్మయ్య, ఓదయ, రమేష్, రమేష్ ,పోచయ్య , సులోచన, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి నూతన రామాలయానికి విరాళంగా

-లక్ష రూపాయల విరాళం అందించిన ఎన్ ఆర్ ఐ దంపతులు

కూసుమంచి సెప్టెంబర్ 15( తెలంగాణ పత్రిక న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలో సుమారు రెండు కోట్ల రూపాయలతో, రాతి శిల్పాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ దేవస్థానం ఆలయం కొరకు.. కూసుమంచి వాసి ఖమ్మంలో స్థిరపడిన వ్యాపారవేత్త ..కూరపాటి వీరయ్య,వారి కుమారుడు కోడలు..కూరపాటి కిషోర్ కుమార్,మాధవి (ఎన్.ఆర్.ఐ) ఆలయ నిర్మాణ పనులను శిల్పాల గొప్పతనాన్ని చూసి ఉన్న ఊరిని కన్నతల్లిని మరిచిపోవద్దనీ,ఢిల్లీకి రాజు అయిన తల్లికి మాత్రం కొడుకే కదా అని ఉన్న ఊరిని మరచిపోకుండా, అద్భుతమైన శిల్పాల



నైపుణ్యాన్ని చూసి వారు వెంటనే నూతన రామాలయ కమిటీ సభ్యులకు విరాళంగా ఒకలక్ష నూట ఎనిమిది రూపాయలు రాసి ఇవ్వడం జరిగింది ఇవ్వడమే కాక అతి త్వరలో కళ్యాణ మండపానికి అయ్యే ఖర్చు కూడా ఆలోచన చేస్తానని కమిటీ సభ్యులకు వివరించారు. నూతన రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు వారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, చెన్న నాగన్న, వీరవెల్లి వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, మాదాసు ఉపేందర్ రావు, చెన్నమోహన్ రావు, భారీ వీరభద్రం, అర్వపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి,గుండా శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, ఖగేందర్ గౌడ్, వెంగళరావు, తంగెళ్ల చంద్రయ్య, విజయ్ పాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరును కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి నియోజకవర్గం లో తల్లాడ, కల్లూరు, వీఎమ్ బంజర్, సత్తుపల్లి, వేంసూరు మండలాల రైతులు యొక్క సమస్యలను పరిష్కరించడానికి సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ త్వరలో రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

-ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.



ఏటూర్ నాగారం(ములుగు) 15సెప్టెంబర్ తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఐటిడిఎ గిరిజన సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి మిస్.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (20) దరఖాస్తులు. జే. వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘీభావం నల్ల బ్యాడ్జీ లతో ధర్న

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)





కలకత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి మంచిర్యాల జిల్లా లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘీభావంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో కలకత్తా లోని కోల్ ఇండియా కార్యాలయం ముందు బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అల్ ఇండియా కోల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నా పోరాటానికి సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, గత 27 సంవత్సరాల నుంఛి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు .అధికారులకు మాదిరి గానే సిపిఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాలకోసం విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు పెంచాలని, 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు కూడా 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలని , కనీస పెన్షన్ 15 వేలుగా నిర్ణయించాలని , సింగరేణి ల మారుపేర్లను సరి చేయాలని, సింగరేణి లో కొత్తగ అండర్ గ్రౌండ్ బొగ్గు బావులను ప్రారంభించాలని నినదించారు . అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలని, ఏరియా హాస్పిటల్ లల్లో ఉచితంగా వైద్యం అందించి బి.పి , సుఘర్ గోళీలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోల్ ఇండియా, సింగరేణి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాలబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య , సలహాదారుడు పి పోచయ్య , నాయకులు ఎల్లబోని గంగయ్య , రమేష్ , రాజిరెడ్డి , గోపతి లక్ష్మణ్ , మేకల రామయ్య , పరిష శ్రీనివాస్ , ఎం సత్యనారాయణ రావు , గూడ శ్రీనన్న , దేవులపల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెన్షన్లను అమలు చేయాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్15(తెలంగాణ పత్రిక)

పెంచిన పెన్షన్లను ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జన్నారం మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ డిమాండ్ చేశారు. పెంచిన పెన్షన్ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం దివ్యాంగులు, బీడీ కార్మికులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానిక డిప్యూటీ తాసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెంచిన పెన్షన్లను ఇంకా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు, దివ్యాంగులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్15(తెలంగాణ పత్రిక)

విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్షిప్పు, ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబివిపి రాష్ట్ర నాయకులు పందిరి మనీష్ డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్షిప్పు చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు వారి కళాశాలలను నిరవధికంగా మూసివేసిన విషయం తెలిసిందే. వారికి మద్దతుగా ఏబీవీపీ నాయకులు విద్యార్థులు సోమవారం జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ చౌరస్తాలో ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. స్కాలర్షిప్పు, ఫీజు రియంబర్స్ లను ప్రభుత్వం చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు మూసివేశాయని, దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, పలు కళాశాలల విద్యార్థులు, పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రశంస పత్రాలను అందుకున్న ఉపాధ్యాయులను మండల విద్యాధికారి గంగారం ఘనంగా సన్మానించారు ప్రశంస పత్రాలు అందుకున్న వై యశ్పాల్, కే రమేష్, ఏ రాజు, డి వెంకట రామారావు, డి సతీష్, కే జ్యోతి, ఏం రాజు, సిహెచ్ రామారావు, ఏం భవాని, సిహెచ్ రామ, ఏ అంబేద్కర్, డి శ్రీనివాస్ లను తోటి ఉపాధ్యాయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంప్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్లో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ను ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు విద్యార్థిని విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు 8 గ్రాముల కన్న తక్కువ హిమోగ్లోబిన్ ఉన్న విద్యార్థులకు ఐరన్ మాత్రం అందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, డాక్టర్ అరుణ, అఖిల్. పవిత్ర ఏఎన్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు

# బొంతలు కుట్టే వ్యాపారం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు

-25 వేలు రూపాయలు నగదు 25-గ్రాముల బంగారం 43- తులాల వెండి

-ఓమిని ద్విచక్ర వాహనం స్వాధీనం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:





పగలు పుట్ట బొంతలు కుట్టే వ్యాపారం చేస్తూ రాత్రి సమయంలో దొంగతనాలు చేస్తున్న ఆరుగురు దొంగలను పట్టుకున్న వనపర్తి రూరల్ పోలీసులు కేసు వివరాల్లోకి వెళితే తేది 26.8.2025 రోజు వాళ్ళ ఇంటికి తాళం వేసి హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లి చూయించుకొనుటకు వెళ్ళాడు. తిరిగి ఈ నెల 07.09.2025 రోజు ఉదయం అంచా 07.00 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసుకుంటే ఇంటికి వేసిన తాళం పగులగొట్టబడి ఉన్నది. లోపలికి వెళ్లి చూడగా బంగారు పుస్తెలతాడు, బంగారు కమ్మలు, మాటీలు బంగారు గొలుసు, చేతి ఉంగరం, బంగారు పూస్తెలు మరియు 30 తులాల వెండి వస్తువులు మొత్తం విలువ లక్ష ఇరవై వేల1,20,000 రూపాయలు గలిగినటువంటివి ఎవరో గుర్తు తెలియని దొంగలించారని పెద్దగూడెం తండాకు చెందిన బాణావతు ప్రసాదు, వనపర్తి రూరల్ పోలీస్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, ఈ సెక్షన్ల 198/205 U/s 331 (4), 305 బి ఎన్ ఎస్ 24 కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నేరస్తులను పట్టుకున్న విధానం: నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా రావుల గిరిధర్ పర్యవేక్షణలో, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్లు అధ్వర్యంలో, వనపర్తి సీఐ,కృష్ణయ్య సూచనల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాకేంతిక పరిజ్ఞానం ఉపయోగించి తేది 14-09-2025 నాడు సాయంత్రం పెద్దగూడెం X రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా నేరస్తులు ఆరుగురు ఓమిని వ్యాన్ పైన వస్తుండగా అనుమానంతో వారిని అపి విచారించగా వారు చేసిన నేరములను ఒప్పుకున్నారు. నేరం చేసిన విధానం మొత్తం ఆరుమంది నేరస్తులు కలిసి వారు ముందే వేసుకున్న పథకం ప్రకారం, వారందరూ ఒక ఓమిని వ్యాన్ లో, వీళ్ళ వృత్తిలో భాగమైన బొంతలు కుట్టిందుకు వివిధ గ్రామాలలో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇంటిలను ముందుగానే గుర్తించి ఆ రోజు పగలు అక్కడే ఉండి రాత్రి సమయంలో ఆరుగురు కలిసి తమ వెంట తెచ్చుకున్న ఇనుపరాడుతో ఇంటి తాళం, బీరువాలను పగలగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి వస్తువులను నగదును దొంగిలించుకుని వెళ్ళిపోతారు. నిందితుల వివరాలు ఎ 1-కొండ హరికృష్ణ, ఎ2:- గుజ్జుల కృష్ణయ్య ఎ 3- గుజ్జుల వినోద్, ఎ 4- గుజ్జుల భాగ్య లక్ష్మి, వీరందరు కొత్తపేట గ్రామం పెద్దకొత్తపల్లి మండలం, నాగర్కర్నూల్, ఎ 5: గుజ్జుల రాజశేఖర్, ఎ 6 గుజ్జుల లక్ష్మి ఇద్దరూ వనపర్తి జిల్లా, పెబ్బేర్ పట్టణానికి చెందినవారు. నేరస్తులపై వివిధ పోలీస్టేషన్లో నమోదు 1) వనపర్తి రూరల్, పెబ్బేర్, ఆత్మకూరు నాగర్ కర్నూలు జిల్లాలలో వివిధ పోలీస్టేషన్లో దొంగతనం నేరాలలో కేసులు నమోదయ్యాయని డిఎస్పీ తెలిపారు. 25 వేలు రూపాయలు నగదు 25-గ్రాముల బంగారం 43-తులాల వెండి ఓమిని వ్యాను ద్విచక్ర వాహనం స్వాధీనం మొత్తం స్వాధీన పరచుకున్న పొత్తు విలువ సుమారు 3,00,000/- రూపాయలు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి రూరల్ ఎస్సైలు, జలంధర్ రెడ్డి, వేణుగోపాల్ పోలీసు కానిస్టేబుళ్లు రఫి, అంజనేయులు, నవీన్ గౌడ్ లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో వనపర్తి సిఐ, కృష్ణయ్య, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, వనపర్తి రూరల్ రెండవ ఎస్సై, వేణుగోపాల్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం

రాయికల్ సెప్టెంబర్ 15 (తెలంగాణ ప్రతిక):





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భారతదేశపు ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. మైసూరు సంస్థానానికి 1912 నుండి 1918 దివానుగా పనిచేశాడు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. అతను ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించాడు. భారతదేశంలో ఆయన జన్మదినమైన సెప్టెంబరు 15ను ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు. మైసూరులో గల ఆనకట్ట కృష్ణరాజ సాగర్ కు అతను ఛీఫ్ ఇంజనీరుగా పనిచేశాడు. హైదరాబాదును మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించాడు. 1911లో అతను కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ గా నియమితుడయ్యాడు. 1915 లో మైసూరు దివానుగా ఉండగా అతను ప్రజలకు చేసిన ఎన్నో సేవలకు గాను బ్రిటిషు ప్రభుత్వం నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ అనే బిరుదును ఇచ్చింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1955 లో భారత దేశపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ యాభై సంవత్సరాల పాటు, బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆయనకు గౌరవ సభ్యత్వాన్నిచ్చాయి. భారతదేశంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. 1923లో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కు ఇతడు అధ్యక్షుడిగా వ్యవహరించాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, షారూ,రజిత ,సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య,నిహారిక, కవిత , ప్రవంతి, సాయి హర్ష,మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

-రైతులు ఆందోళన చెందవద్దు,ఇంకా యూరియా సరఫరా అవుతుంది..

-గ్యాస్ స్టవ్ పైనే విద్యార్థులకు ఆహార పదార్థాలను సిద్ధం చేయాలి

-విద్యాలయం ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బోయినపల్లి సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక)





జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.బోయినపల్లి మండలం కొదురుపాక లోని రైతు వేదికలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా,కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా టోకెన్ పద్ధతి,ఎరువుల పంపిణీ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు.యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా..ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు.

**గ్యాస్ స్టవ్ పైనే వంటలు సిద్ధం చేయాలి**

గ్యాస్ స్టవ్ పైనే విద్యార్థులకు ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్-ఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.పూర్తి చేసిన కిచెన్ షెడ్, విద్యాలయం ఆవరణను పరిశీలించారు. విద్యాలయం ఆవరణలో నీరు నిలవకుండా,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.ఈ పర్యటన లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం,ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు,ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్సీయల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అశ్వారావుపేట ఎమ్మెల్యే గౌరవ జారె ఆదినారాయణ మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా విధానం విద్యా వసతులు ఉపాధ్యాయుల పనితీరు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి నాణ్యమైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు విద్యార్థుల విషయంలో చిన్నపాటి అలసత్వం కూడా వహించరాదని సిబ్బందిని ఆదేశించారు పాఠశాలలో ఉన్న చిన్నపాటి లోపాలను వెంటనే సరిచేసేలా సంబంధిత అధికారులకు సూచించారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం ఎప్పటికప్పుడు తన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.